RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

పూట గడవడం ఇబ్బందిగా ఉంది 1962 సిబ్బంది

మాకు జీతాలు ఇప్పించండి మహా ప్రభో 2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:69 | ఎడిటర్. బి. వెంకన్న | బుధవారం,జూన్25,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

- 18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్
- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే
- నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది
- పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్



**హైదరాబాద్, జూన్24 తెలంగాణ పత్రిక :** పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి.

➢ మిగతా 2వ పేజిలో..

# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమిక్ష
- పటిష్టాంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన



**హైదరాబాద్, జూన్ తెలంగాణ పత్రిక :** చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమిక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో

➢ మిగతా 2వ పేజిలో..

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ

**హైదరాబాద్, జూన్24 తెలంగాణ పత్రిక :** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్



కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు.

# ఓయూ పరిధి పరీక్షలా ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్24 తెలంగాణ పత్రిక :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

**జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు**

న్యూఢిల్లీ, జూన్24 **తెలంగాణ పత్రిక** : రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మొయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ



**పుణె, జూన్24 తెలంగాణ పత్రిక :** అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు.

# టీనేజ్ లవ్‌లో కూతురు

- మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక
- ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని
- మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు

**హైదరాబాద్,జూన్ తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది.

# కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

**ఎపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్, జూన్24 తెలంగాణ పత్రిక :** గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

- 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ
- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్24 తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం

➢ మిగతా 2వ పేజిలో..

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

**రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ**



**న్యూఢిల్లీ, జూన్24 తెలంగాణ పత్రిక :** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు.

## విద్యార్హతలు లేని ఉపాధ్యాయులు..
## ఇరుకైన ఆట స్థలాలు..

**ఆహ్లాదకరమైన వాతావరణానికి దూరం అయితున్న విద్యార్థులు**

**అధిక ఫీజులు.. చిన్న తరగతి గదులు**

**ప్రీ ప్రైమరి పేరుతో విద్యార్థుల జీవితాలతో ఆటలా..!?**

**జిల్లా, మండల విద్యాధికారుల తనిఖీలు తూతూమంత్రంగానే..!?**



**గజ్వేల్, జూన్ 24,(తెలంగాణ పత్రిక):**
గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో గత 20ఏళ్లుగా నడుస్తున్న ఒక ప్రయివేట్ పాఠశాలలో కనీస అర్హత ఉన్న ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరగడం లేదనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆ పాఠశాల కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇరుకైనా గదులలో విద్యా బోధన, ఇరుకైనా ఆట స్థలం, కనీసం బిఈడి, డిఈడి, టెట్ అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు లేకుండానే ఆ పాఠశాలను నడిపిస్తున్నారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యా బోధన చెయ్యాలంటే సదరు వ్యక్తి ఉన్నత విద్య చదివి ఉండాలన్న ప్రభుత్వ నిబంధన ఉంది. పెద్ద చదువులు చదవని వారితో బోధన జరిగితే విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం లేకపోలేదు. 20ఏళ్లుగా నడుస్తున్న ఆ పాఠశాలలో పిల్లలు ఆడుకొనే ఆట స్థలం కూడా లేదంటే ఆ పాఠశాల పరిస్థితి ఏ రకంగా ఉందో ఆలోచన చేస్కోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యార్థులకు సరియైన బోధన అందాలంటే ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండడంతో పాటు, తరగతి గదులు కూడా విశాలంగా ఉండి, ఆ పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి. అలాంటివి ఏవి లేకుండా ఉంటే విద్యార్థులు సరిగ్గా చదవడం కష్టంగా మారుతుంది. అసలు కుకునూరుపల్లి మండల కేంద్రంలో నడుస్తున్న ప్రయివేట్ పాఠశాలలు ఎన్ని తరగతులు నడిపిస్తామని అనుమతులు తీస్కున్నాయో..!?.. ఎన్ని బస్సులకు అనుమతి ఉందో..!? బిల్డింగ్ షిఫ్టింగ్ లకు అనుమతి ఉందా..!? అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఉండే ఫై ర్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉందా..!?.. ప్రీ ప్రైమరి కి అనుమతి ఉందా..!? ఒక తరగతి గదిలో ఎంతమంది విద్యార్థులు కూర్చుంటున్నారు..!? ఎంత మంది ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు.. ఇవన్నీ అంశాలపై ఇప్పటి వరకు జిల్లా, మండల స్థాయి అధికారులు తనిఖీలు చేయకపోవడం గమనార్హం.. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు నడిపేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న పుట్టగొడుగుల్లా ప్రయివేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయి అంటే విద్యాశాఖ అధికారులు ఎంత మేరకు పని చేస్తున్నారో అర్థం చేస్కోవల్సిన అవసరం ఉంది. ప్రయివేట్ పాఠశాలల గురించి గతంలో పలుమార్లు విద్యాశాఖ అధికారులకు చెప్పిన పట్టిచ్చుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ అధికారుల అండదండలు, ఆశీర్వాదాలతోనే ప్రయివేట్ పాఠశాలలు నడుస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చూడాలి ఇకనైనా విద్యా శాఖ అధికారులు తనిఖీ లు చేస్తారో.. లేదో..!? చేసి చర్యలు చేపడతారో లేదో...

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం




**గజ్వేల్, జూన్ 24,(తెలంగాణ పత్రిక):**
గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి మండల ఎంపీడీఓ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, మాజీ ఎంపీటీసీ లు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, తూం మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డమైనా రవీందర్, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూన్ 24**



రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల 60 వేలు,71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 71 లక్షల రూపాయల విలువగల చెక్కులను రాయికల్ గుడేటి రెడ్డి సంఘం లో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున, ఎంపిడిఒ చిరంజీవి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు,మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

**మొదటిపేజీ తరువాయి..** పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయో గించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

**మొదటిపేజీ తరువాయి..** చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

**మొదటిపేజీ తరువాయి..** చేశారు. రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## యువత మేలుకో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండు

**-వైరా ఏసిపి రెహమాన్**




**తెలంగాణ పత్రిక' జూన్ 24 ఖమ్మం స్టాపర్/వైరా**
యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలను వాడటం వలన విద్యార్థుల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని వైరా ఏసిపి అన్నారు . వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి అధ్యక్షతన జరిగిన మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసిపి రెహమాన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడుసావాసాలు అలవాటై బంగారు భవిష్యత్తును ఆగమాగం చేసుకుంటున్నారు తెలిసి తెలియని వయసులో స్నేహితుల ప్రోత్బలంతో గంజాయి, డ్రగ్స్, జరద ,పాన్ పరాగ్ మొదలైన వాటికి అలవాటు పడుతున్నారని ,దీనివలన అనారోగ్య సమస్యలు వస్తాయని, క్రమంగా లివర్ , గుండె చెడిపోతుందని మానసిక అశాంతి గురవుతారని ,కుటుంబంలో కూడా అనేక రకాల దుష్పరిమానాల సంభవిస్తాయని సమాజంలో అశాంతికి కారణం అవుతాయని, దీనివల్ల సమాజంలో హింస కార్యక్రమాల కారణమవుతాయని తెలిపారు .దీని నరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు.1098 ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా కోరారు.ఈ సమాచారాన్ని ఎవరికీ తెలియకుండా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీ పి రామారావు మరియు ఎన్ఎస్ఎస్పిఓ బండి ఈశ్వర్ ,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువు



**వేములవాడ, జూన్,24, తెలంగాణ పత్రిక.**
మై భారత్ , ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో యోగా దేను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన సంఘం నాయకులు మంద రాజేందర్ మాట్లాడుతూ.భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో సెప్టెంబర్ 27, 2014న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో యోగా విశిష్టతను తెలియజేస్తూ ప్రపంచ దేశాలు అన్ని కూడా జూన్ 21 యోగ డే ను పాటించాలని ప్రతిపాదించారని ఈ ప్రతిపాదనను డిసెంబర్ 11, 2014న ఆమోదించారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారు, యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం. 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది మరియు దీని అర్థం చేరడం లేదా ఏకం చేయడం, ఇది శరీరం మరియు చైతన్యం యొక్క ఐక్యతను సూచిస్తుందని, యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యం అని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు వికాస్ గౌడ్, మై భారత్ మాజీ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, కళాశాల అధ్యాపకులు నరేష్, నజీర్,మనీష్,వినయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూట గడవడం ఇబ్బందిగా ఉంది 1962 సిబ్బంది

**మాకు జీతాలు ఇప్పించండి మహా ప్రభో**




**ఏటూరునాగారం(ములుగు)జూన్24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయేకుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది,తీరనిది మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యలు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకురాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జీఎస్సార్...



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 24 (తెలంగాణ పత్రిక):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కట్కూరి అశ్వినీ జ్ఞాపకార్థం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 - 2025 పదవ తరగతి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరీక్ష అని తన ప్రతిభకు తొలి పట్టా అని, విద్యార్థి జీవితంలో తొలి మధుర జ్ఞాపకమని ఏ విద్యా ఫలితంలోనైనా ముగ్గురి కఠోర శ్రమ దాగి ఉంటుందని గురువు, విద్యార్థి, తల్లిదండ్రుల సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని అన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని పాఠశాలలో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నతమైన చదువులు చదివి పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసే స్థాయికి ఎదగాలని కోరారు. విద్యా సముపార్జన ద్వారా మాత్రమే మనిషి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని కోరారు. ముందుగా పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**(తెలంగాణ పత్రిక) జూన్ 24 గరిడేపల్లి**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలనుసారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ వసంతం లోపు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ, మండల కమిటీల ఏర్పాటు కొరకై పిలుపునివ్వడం జరిగింది. అట్టి కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 24-06-2025 న సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పొనుగోడు గ్రామంలో సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ సూచనలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, ఏపూరి రాజు మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ సూచనలతో, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ,కొత్తపల్లి రవి మాదిగ, ఆలంపల్లి శేఖర్ ఇన్చార్జిల బాధ్యతలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పొనుగోడు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా కుర్రి శివ ని ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా కత్తి గురవయ్య , చిలక సందీప్, అప్పికట్ల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా నందిపాటి రమేష్ , సహాయ కార్యదర్శి మామిడి రాజు, రాం ప్రశాంత్, కోశాధికారి నందిపాటి సైదులు, సోషల్ మీడియా చిటికెల రాహుల్, ఇరుగు అనిల్, నందిపాటి గోపి, ఆర్గనైజర్ సెక్రెటరీలుగా అవిరెండ్ల వాసు, పంగ నరేష్ , మధ్యమదుగు అరవింద్, నందిపాటి వెంకటేశ్వర్లు (మంకయ్య ), అధికార ప్రతినిధులుగా చిటికెల రాజు నందిపాటి రాజు, కోఆర్డినేటర్స్ కుర్రి బిక్షం, పంగకనక రత్నం, ఆదూరి కిరణ్, గౌరవ అధ్యక్షులుగా నందిపాటి మల్లయ్య, పంగ ముత్తయ్య, చిటికెల ప్రేమ్, బచ్చలకూరి జానకి రాములు, నందిపాటి పెద్ద సత్తయ్య, నందిపాటి బంగారు వెంకటయ్య,గౌరవ సలహాదారులుగా నందిపాటి పెద్ద వెంకటయ్య, చిలక పిచ్చయ్య, రామ్ సుందర్ రావు, నందిపాటి వంక సైదులు, నందిపాటి ప్రభాకర్, కటారి భాగ్య రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు గ్రామ కమిటీ ఇంచార్జ్ కుర్రి వెంకన్న



మాదిగ, కమిటీ సభ్యులుగా నందిపాటి భిక్షం, చిటికెల ప్రభుదాస్, ఆదూరి సాయి, నందిపాటి కార్తీక్, లంజపల్లి నవీన్, రామ్ సైదులు, నందిపాటి దావీదు, మీసాల రాజేష్, నందిపాటి కళ్యాణ్, చిలక వంశి, కత్తి వేణు, చిలక మనోహర్ గని, పంగరాజు, నందిపాటి మహేష్, నందిపాటి అఖిల్, చిలక మనోజ్, నందిపాటి చిన్ని, చిలక రవి, అప్పికట్ల చింటూ, నందిపాటి గౌతం , కుర్రి సుధాకర్, రామ్ పవన్, అప్పికట్ల అశోక్ ,లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు, యువకులు, మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా దాడులను ఖండించండి!

## అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం!!

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 24 (తెలంగాణ పత్రిక)**

అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడులు పరోక్షంగా,ప్రత్యక్షంగా,రోజురోజుకు పెచ్చరిల్లి పోతున్నాయని,పాలస్తీనా,ఇరాన్ లలో ఈ నేపథ్యంలోనే ఇజ్రాయిల్ ద్వారా వరుస దాడులకు పాల్పడిన సంఘటనలు కొనసాగుతున్నాయని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ లు ఆరోపించారు. జూన్ 24 నాడు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తో పాటు,ఇతర వామ పక్ష పార్టీల పిలుపులో భాగంగా ఆలేరు లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా దాడులను ఖండిస్తూ ప్రదర్శన నిర్వహిస్తూ నిరసన తెలిపారు. యుద్ధోన్మాది అమెరికా,ఇజ్రాయిల్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిక్ష పతి,జనార్ధన్ లు మాట్లాడుతూ..పశ్చిమాసియాలోని దేశాలలో అనవసరమైన జోక్యాన్ని చేసుకుంటూ,తమ దేశాల సార్వభౌమాధికారాన్ని నాశనం చేస్తుందని, అమెరికా గతంలో ఆఫ్ఘనిస్తాన్,లెబనాన్,



ఇరాక్,సిరియా,జోర్డాన్ ఇప్పుడు పాలస్తీనా,ఇరాన్ లపై తమ దోపిడీ దురాక్రమణ దాడులను కొనసాగిస్తుందని, ఈ దాడులు అణ్వాయుధ,సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్నాయని ప్రధానంగా,చమురు నిక్షేపాలను స్వాదీనం చేసుకోవడంలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను అమెరికన్ కు తొత్తులుగా ఉన్న దేశాలు తప్ప మెజారిటీ ప్రపంచ దేశాల్లో తీవ్రంగా ఖండిస్తూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయని,చివరికి అమెరికాలోనే ఎక్కువ శాతం ప్రజలు అమెరికా యొద్దోన్మాద చర్యలను ఖండిస్తూ నిరసనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్య




క్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు కల్లెపు అడివయ్య,పద్మ సుదర్శన్,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య, మామిడాల బాల మల్లేష్,గడ్డం మంకయ్య,కొమ్మిడి గోపాల్ రెడ్డి,వంగాల నర్సింహారెడ్డి,ఆర్.ఉదయ్, తమ్మడి అంజయ్య,గోవింద్ పరమేశ్,చింతకింది సత్యనారాయణ,తమ్మడి రమేష్,సుంచు రాములు,దొంతిరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు మత్తుపదార్థం కు బానిస కావొద్దు

**-ఎసిపి రెహమాన్**



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్24**

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని వైరా ఏసీబీ రెహమాన్ విద్యార్థులకు సూచించారు తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో క్రీస్తు జ్యోతి జూనియర్ కాలేజీలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో వైరా ఏసిపి రెహమాన్ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో తల్లాడ స్థానిక ఎస్ఐ వెంకటకృష్ణ మరియు క్రీస్తు జ్యోతి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్. ఫాదర్ తోమస్ .సభా వేదికపై ఉన్నారు. డ్రగ్స్ మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారు ఏసీపి కాలేజీలో విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడి మంచి మార్గంలో నడవాలని చెప్పినారు. చదువుకోవాల్సిన విద్యార్థులు లో మత్తు కు బానిస పోతున్నారు తల్లిదండ్రులు తమ పిల్లలు నిత్యం గమనిస్తూ ఉండాలి విద్యార్థులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. అని ఏసీ పి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల. యజమనయం పాల్గొన్నారు.

## దాహార్తిని తీరస్తున్న మంత్రి అడ్లూరి

**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక)**



**జూన్ 24**

బుగ్గారం మండలంలోని గ్రామాల్లోని కాలనీల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్లు వేయిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యస్వంతరావుపేట్,గంగాపూర్ గ్రామాలలో నీటి సమస్య వున్న ప్రాంతాలలో బోర్లు వేయించగలరని స్థానిక ప్రజలు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్ వేపియడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోర్ ను ప్రారం బించారు. ఆయా గ్రామాల ప్రజలు మంత్రికీ కృత్షతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో యశ్వంతరావుపేట గ్రామ కాంగ్రెస్అధ్యక్షులు,గంగాపూర్ గ్రామ అధ్య క్షులు తదితరులు పాల్గొన్నారు.

## మదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్





**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 24**

మంగళవారం రోజున పోలీస్ సదాశివపేట వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో హై స్కూల్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విద్యార్థు విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత పాల్గొనగా త తహసిల్దార్ సదాశివపేట గారు ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడమే కాకుండా మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగింది ఇన్స్పెక్టర్ సదాశివపేట

## ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం.

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు
- ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి
- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ( తెలంగాణ పత్రిక )**

ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు,.వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియం



త్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ,ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, బి.గంగయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కళిందిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 28న జాబ్ మేళా నిర్వహణ..

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.**

**పెద్దపల్లి ,ప్రతినిధి జూన్ 24 ( తెలంగాణ పత్రిక )**
జిల్లా లోని నిరుద్యోగ యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 28న శనివారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్ లో 40 ఫార్మసిస్ట్, 20 ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ , రిటైల్ ట్రైన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 28 ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7207917714, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు

# భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ దగ్గర రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్...



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 24 (తెలంగాణ పత్రిక):**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో వానా కాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు లిగండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానిచ్చిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

**- మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిన ఎల్లేష్ యాదవ్**





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,జూన్, 24)**
రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల ఏర్పడిన నూతన మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులకు శాలువాతో సత్కారించి, మిఠాయిలు తినిపించి,ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా బోయిని ఎల్లేష్ మాట్లాడుతూ సమాజంలో సమస్యలను వెలికితీసి ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే పాత్ర పాత్రికేయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మార్కెట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన పాల డైరీ కార్యవర్గాన్ని సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 24**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున కరీంనగర్ పాల డైరీ ఎన్నికలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ గంట రమేష్, డైరెక్టర్లు గంట శ్రీనివాస్ ,బరిగల మహేష్ లను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు గంట అశోక్ తోపాటు గుర్రం నాగరాజు గౌడ్, అక్కపల్లి నాగరాజు, పినింగారి రాజు, కాస వెంకటేష్ , రాములు, శ్రీనివాస్, రాజు, శంకర్, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూల్, కార్పొరేట్ స్కూల్ పై చర్య తీసుకోవాలి.

**విద్య హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి.**
**అలాగే 25% పేద విద్యార్థులకు ఉచిత సీట్లు ఇవ్వాలి.DYFI పట్టణ కమిటీ హుజుర్ నగర్.**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, జూన్ 24 (తెలంగాణ పత్రిక):**
హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రవేట్ స్కూల్ కార్పోరేట్స్ స్కూల్స్ యాజమాన్యం పనిచేయాలని DYFI పట్టణ కమిటీ ఆధ్వర్యంలో DYFI పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ (MEO ) కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా DYFI పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో అధిక ఫీజులు నియంత్రణ ,ప్రైవేట్ స్కూల్లో పాఠ్యపుస్తకాల అమ్మరాదు . అర్హత కలిగిన టీచర్స్ నియమించాలి, స్కూల్ బయట ఫీజుల గురించి నోటీస్ బోర్డు



ఏర్పాటు చేయాలి,ఫిట్నెస్ కలిగిన బస్సులో నడిపించాలి, అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ ఉండాలి, ల్యాబ్స్ లైబ్రరీ గ్రౌండ్, టాయిలెట్ సరిపడా తరగతి గదులు కనీస మౌలిక వసతులు లేవన్నారు.అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి ఈ పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కి 25% ఉచితంగా విద్యా నీ అందించాలి. స్కూల్ బయట ఒక రూమ్ తీసుకోని దాంట్లో పెట్టి విక్రయలు జరుపుతున్నారు, అలాగే కొత్తగా స్కూల్ లో అడ్మిషన్ కి వచ్చిన విద్యార్థుల నుండి వేల రూపాయలు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారు అలాగే స్కూల్ యూనిఫామ్, షూస్, టై, ఐడి కార్డు పేరుతో కూడా డబ్బులు దండుకుంటున్నారు కావున ఒకసారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అధిక ఫీజులా దందా ఆపాలి. అలాగే మండల విద్యాశాఖ అధికారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అర్హత లేని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అని అన్నారు లేకపోతే DYFI పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రామాల అనిల్, టౌన్ కమిటీ సభ్యులు రాజేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో పది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారం

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి ఎస్ఐ రాజకుమార్**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 24)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగపూర్ లో మంగళవారం రోజున చంద్ర ఎడ్యూకేషన్ సోసైటి ఆద్వర్యంలో పదవ తరగతి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎస్. నందిని, ఆర్. అభినవి మొదలగు పిల్లలకు మరియు పాఠశాల యాజమాన్యంకు షీల్డ్ , శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా వచ్చిన మండల ఎస్.ఐ.రాజకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చక్కని విద్యనందిస్తూన్నారని మెరుగైన ఫలితాలు వస్తున్నాయని పిల్లలు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అలాగే





పిల్లలు డ్రగ్స్ కు అలవాటు పడవద్దని గుట్కాలు, మందు, సిగరేట్ లు మొదలగు వాటికి దురంగా ఉండాలని క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో డిజిటల్ విద్యను అందిస్తున్నారని విద్యార్థులందరు ప్రభుత్వ బడులలో చేరి బడులను బలోపేతం చేయాలని పిల్లల తల్లిదండ్రులు అన్ని విధాలుగా సహకరించి మన ఊరి ప్రభుత్వ బడులకే పిల్లలను పంపించే విదంగా చూడాలని. కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎన్. శ్రావణ్ కుమార్, మండల సబ్ ఇన్స్ పేక్టర్ ఆఫ్ పోలిసు బోయినిపల్లి, మరియు చంద్ర ఎడ్యూకేషన్ సోసైటి బాద్యులు సి. రామరాజు, డి. శ్రీహరి, పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది పాల్గోన్నారు.

# అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు మంజూరు

**అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు**
**గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పంపిణి చేయని రేషన్ కార్డులు**
**పేద ప్రజలను నట్టేట ముంచిన బి.ఆర్.ఎస్**
**పేదలకు అండగా కాంగ్రేస్ ప్రభుత్వం**
**రైతుల కోసం రైతు భరోసా,రైతన్నల మొహంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం..**
**నూతన రేషన్ కార్డులు పంపిణి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**









**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ( తెలంగాణ పత్రిక )**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్.కే గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో పెద్దపల్లి మండలం పట్టణానికి సంబంధించిన 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక ఎమ్మెల్యే తహసీల్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు

**అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.**
పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత బి.ఆర్. ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందన్నారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్ర అన్యాయం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. రేవంతన్న సర్కార్ విద్యా వైద్యంపై చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహిళామణులకు మేలు చేస్తున్నామని పెద్దపల్లి చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకోవడం జరిగిందని త్వరలో బస్సు డిపో పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొహంలో చిరునవ్వు చూడటమే మా ధ్యేయం అని అన్నారు. రైతులు పండించిన పంటలో కూడా తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘననియంగా జమ చేయడం మనకు గర్వకారణం మని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వేళల ప్రజల మద్దతు ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, సింగల్ విండో చైర్మన్లు డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ట్రాక్టర్ యాజమానులతో చర్చలు

**అధికారులు నిర్ణయించిన ధరలకే ఇసుకను విక్రయించాలి**

**అధిక ధర విక్రయిస్తే కఠిన చర్యలు**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 24)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మానువాడ ఇసుక ట్రాక్టర్ యాజమాన్యంతో చర్చించడం జరిగింది ప్రభుత్య నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను ఎక్కువ ధరకు విక్రయించకూడదని ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలైన వాళ్లకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంకు ఇసుకను మార్కెట్ ధర కంటే తక్కువకు విక్రయి%శీ%చాలని ధరను నిర్ణంచడం జరిగింది మానువాడ నుండి మల్కాపూర్, అనంతపల్లి, కోరేం, దుండ్రపల్లి, గ్రామాలకు ఒక్క ట్రిప్పుకు 3000,రూపాయలు నిర్ణయించారు. అలాగే వెంకట్రావుపల్లి, కొత్తపేట, మల్లాపూర్, మానువాడ, గ్రామాలకు లబ్ధిదారులకు సరిపోయే విదంగా తక్కువకు విక్రయించాలని మిగిలిన (15)గ్రామపంచాయతీలకు ఒక్కొక్క ట్రిప్పుకు 2000,రూపాయలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ ధరలను అతిక్రమించి ఎక్కువ ధరకు ఇసుకను విక్రయిస్తే ట్రాక్టర్ యాజమానుల పై అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

# ప్రముఖ ముఖ్య కంపెనీలో ఉద్యోగాలు సాదించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం విద్యార్థులకు.

**అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక.**

**ఏటూరునాగారం(ములుగు) జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం ( తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) విభాగం లో శిక్షణ పొందిన డిగ్రీ కళాశాల విద్యార్థులకు తేదీ19-06-2025 న టాస్క్ విభాగం, ములుగులో నిర్వహించిన జాబ్ మేళాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం విద్యార్థులు వివిధ కంపెనీలలో 10 మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై అపాయింట్మెంట్ లెటర్స్ పొంది ఉద్యోగాల్లో జాయిన్ కావడం జరిగింది. అట్టి విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం ప్రిన్సిపల్ బి. రేణుక ప్రశంసించటం జరిగింది. అలాగే టి ఎస్ కె సి కోఆర్డినేటర్ కనీస్ ఫాతిమా, మెంటార్ హెచ్. రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, భాస్కర్, సుమలత, జీవవేణి, అభిలాష్తదితరఅధ్యాపకులు కూడా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ప్రశంసించారు.

## మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకూడదు

**అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్.....**

**సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక తెలుగు దినపత్రిక జూన్ 24**





అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మిషన్ పరివర్తన నష ముక్త్ భారత్ మరియు మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు కళాశాల విద్యార్థులతో కలిసి వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భారతదేశాన్ని నశా ముక్త భారత్ గా నిర్మించాలని, యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరినారు మత్తు పదార్థాలకు బానిసై చదువులు పాడు చేసుకోవద్దని ఉన్నత చదువులు చదువుతూ యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు అనంతరం విద్యార్థులతో నష ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జిల్లా పోలీసు అధికారులు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, నష ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు దివ్యాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ సంగారెడ్డి జిల్లా

# వానమ్మ రావమ్మ అంటూ రైతన్నల ఎదురుచూపు...

**జాడ లేని తొలకరి చినుకులు**

**వరునుడి కోసం రైతన్నల చూపు.**

**మేలో కురిసిన వానలకి మురిసిన రైతులు.**







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 24**

రైతన్నలు వానమ్మ రావమ్మ అంటూ ఎదురుచూస్తున్నారు ముందస్తు వర్షాలు జిల్లాలో మురిపించిన... తొలకరి వర్షాల జాడ లేకపోవడంతో అన్నదాతలు ఆశగా వరుణుడి కోసం ఎదురుచూస్తున్నారు. మునుపెన్నాడు లేని విధంగా ఈ ఏడు మే చివరి మాసంలో ఓ మోస్తరు వర్షాలు కురవడంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీంతో అన్నదాతలు ఉత్సవంగా పంటలు సాగు కోసం సన్నద్ధం అయ్యారు విత్తనాలు కొనుగోలు చేయడం వరి పంటకు నారు పోయడం ప్రారంభించారు మే 25 నుంచి భారీ వర్షాలు కురుస్తాయని రైతులు పంటల సాగుకు సన్నదం అయ్యారు తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో అన్నదాతలు ఆందోళన గురి అవుతున్నారు. ప్రస్తుతం 30 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి వర్షాలు సరైన సమయంలో వర్షాలు కురవకుంటే ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు రైతు ముందడుగు వేసే పరిస్థితి ఉందా అనేది ప్రశ్నార్థకంగా మారడంతో రైతులు ఆకాశం వైపు వానమ్మ కోసం ఎదురుచూస్తున్నారు

# ఆర్థిక ఇబ్బందుల్లో 1962 సిబ్బంది.

**నెలల తరబడి జీతాలు రాక.**

**ఏటూరునాగారం(ములుగు) జూన్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయేకుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది,తీరనిది మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి



కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకురాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

# ముత్తవరపు సుబ్బారావు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందుచేత.

**ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ -**

**కోదాడ : జూన్ 24 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )**

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులైనటువంటి బాడిశ లక్ష్మీరూపిక, కాసాని సాయి, చైతన్య, మాధవరపు సింధు ఎలాగల వినయ్ లకు కాపుగల్లు మాజీ సర్పంచ్ ముత్తవరపు సుబ్బారావు, లక్ష్మమ్మ ల జ్ఞాపకార్థకంగా వారి కుమారుడైన ముత్తవరపు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కాపుగల్లు గ్రామ హై స్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అధ్యక్షతన ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ స్కూల్ కాలేజీలలో చదివించి అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ముత్తవరపు పాండురంగారావు ప్రధానోపాధ్యాయులు రామారావు, ఆర్డిఓ సూర్యనారాయణలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రవి, నంబూరి లక్ష్మయ్య, ముత్తవరపు వెంకటేశ్వరరావు, వీరపునేని కొండయ్య, జిల్లపల్లి శ్రీనివాస్, బడిశ నర్సింహారావు, హనుమంతరావు, అనబత్తుల రామయ్య, సుబ్బారావు, నాగయ్య, కాసాని వీరయ్య, బాలేబోయిన సతీష్, నూకతోటి త్రినాధ్, సత్యనారాయణ యడల, కొండా సైదులు, లెక్కల శ్రీనివాస్, పెద్ద గౌడ్ వెంకటేశ్వర్లు, పాకాలపాటి వెంకటేశ్వరరావు, గోండెబోయిన వీరబాబు, నాగులు, బజార్, దేవరశెట్టి శ్రీనివాస్, బహుమతులు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





# డ్రగ్స్ తో నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ లోని కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ తో కలిసి సమీక్షించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 24**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్





సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు.జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ను ఆదేశించారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ... జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి.డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు.ఇట్టి కార్యక్రమంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయండి

**.. కార్మికుల యూనియన్**

**శంషాబాద్ ప్రతినిధి జూన్ 24 తెలంగాణ పత్రిక..**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయండి అని మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ మండల విద్యాధికారికి లేఖ ను సమర్పించారు. మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సంస్థలకు (అక్షయపాత్ర) అప్పగిస్తామని ఎంఈఓ హెడ్మాస్టర్లకు ఆదేశాలు జారీ చేశారని, మధ్యాహ్న భోజన కార్మికులను ఒత్తిడి చేసి సంతకాలు సేకరిస్తున్నారని, కావున మధ్యాహ్న భోజన కార్మికులందరు స్వచ్ఛంద సంస్థకు అప్పగించోద్దని ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. 23 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన పథకం లొ పనిచేస్తూ జీవనం కోన సాగిస్తున్నామని, తమ జీవితాలను రోడ్డు మీద పడవేయవద్దని తెలిపారు. ఇదివరకు ఉన్న



మాదిరిగా మధ్యాహ్న భోజన కార్మికులకు పథకం వర్తించేలా చూడాలని శంషాబాద్ ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గణేష్, రాజేష్, నర్సింగ్,రాములు, సంతోషమ్మ, లావణ్య, కమలమ్మ, రజిత, భారతమ్మ రమాదేవి, శారదమ్మ, జయమ్మ, మీరాబాయి, సువర్ణ, వాలి సునీత, లక్ష్మమ్మ, మయూరి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ఏరియల్ తక్షణమే విడుదల చేయాలని మెరుపు సమ్మె చేసిన కార్మికులు

**కార్మికుల సమ్మెతో మూడు నెలల ఏరియల్స్ విడుదల చేసిన కమిషనర్**

**సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు**



**పినపాక,, జూన్ 24(తెలంగాణ పత్రిక)** మున్సిపల్ యూనియన(సి ఐ టి యు) కమిటీ ఆధ్వర్యంలో 23.24 కార్మికులు మెరుపు సమ్మె బాట పెట్టారని. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ గతంలో కార్మికులు ఏరియల్ 22 నెలలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఆందోళన చేసిన ఫలితంగా మూడు నెలల ఏరియల్సు నెలలోపు ఇస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని కానీ నెలలు గడుస్తున్నా నేటికీ ఇవ్వలేదని అందుకుగాను కార్మికులు సమ్మెబాట పట్టారని వారన్నారు. కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విషయంలో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని సీరియల్స్ ఇతర సమస్యలు పరిష్కరించడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు . సమ్మె బాట పట్టిన కార్మికులకు మణుగూరు మున్సిపల్ కమిషనర్ మూడు నెలలు ఏరియల్సు తక్షణమే మంగళవారం విడుదల చేస్తున్నారని తెలిపారని వారికి ఇతర సమస్యలను కూడా పరిష్కారం వైపు ఉండాలని లేని పక్షంలో సి ఐ టి యు ఆధ్వర్యంలో అందులో పోరాటాలు చేస్తామని అన్నారు. మణుగూరు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు పల్లపు నాగేశ్వరరావు. లక్ష్మీనారాయణ. రమాదేవి హరీష్ టి నరసయ్య. చంద్రయ్య. పద్మ. రామకృష్ణ. సతీష్. పుల్లయ్య .దుర్గయ్య. త్రిమూర్తులు తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

**ప్రైవేటు పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూలు**

**- పాఠశాలలో యూనిఫామ్. పుస్తకాల విక్రయం**

**- విద్యా హక్కు చట్టానికి తూట్లు**

**- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు**

**-ఉదాసీన వైఖరి లో విద్యాశాఖాధికారులు**

**- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్**

**పినపాక,, జూన్ 24 (తెలంగాణ పత్రిక)** మణుగూరు మండల పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీ పై ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .విద్య ను వ్యాపార ధోరణితో యజమాన్యాలు వ్యవహరిస్తుండటంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోందని, ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువు కే ఖర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ల్లో చదివించాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారని, విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులు వసూళ్లు చేస్తున్నారని. తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు.. పాఠశాలల్లో ఫీజుల కు తోడు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్బుక్ లు, బస్సు ఫీజు లంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది అంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయని కొంత మంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారని అన్నారు. మణుగూరు, మండలం లో ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యసంస్థలకు కట్టబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు మండిపడ్డారు.నకిలీ బ్రోచర్ల తోటి విద్యార్థులను తల్లిదండ్రులను తప్పు దోవ పట్టిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు అడ్మిషన్ల పేర్లతోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి దగ్గర ఉరంచుకొని ఫీజు కడితే ఇస్తామని లేకుంటే ఇవ్వమని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినేలా నడుచుకుంటున్నాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి, విద్యార్థులను సమీకరించు కొని పోరాటం నిర్వహిస్తామని. గత ఏడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 40 శాతం వరకు ఫీజులను పెంచాయని దీనికి తోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 30 శాతం పెరగడం తల్లి దండ్రులకు అదనపు భారంగా మారిందన్నారు.. మణుగూరు, కార్పొరేట్ పాఠశాల లో అడ్మిషన్ కోసం అధిక ఫీజులు వసూలు చేయడంతో తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారని ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు



ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించకపోతే ఎన్ ఎస్ ఎఫ్ తరపున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జి ఓ నెం (1) ప్రకారం ప్రభుత్వ పాఠశాల పుస్తకాల నే ప్రైవేటు పాఠశాలల్లో వినియోగించాలని, అడ్మిషన్ ఫీజు వసూలు చేయడానికి ఎలాంటి అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు ఎవరైనా వసూలు చేసినట్లు మా దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు చేపడతామని ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి తెలిపిన్నారు.ప్రవేట్ పాఠశాలల్లో యూనిఫామ్ పుస్తకాలు అమ్ముతే చర్యలు తీసుకుంటాను. ఫీజులు నియంత్రించేందుకు తల్లిదండ్రులతో కలిసి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కమిటీ లు వేయాలని సూచించారు అధిక ఫీజులు ఎవరు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, యూత్ కార్యదర్శి గోగు సాయి, ములుగు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బాడిస సువాస్, వంశి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు




**సదాశివపేట జూన్ 24 తెలంగాణ పత్రిక** మంగళవారం నాడు సదాశివపేట మండలం నుండి సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు రైతు భరోసా సంబరాలకు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు, రైతులు ఈ కార్యక్రమంలో ఏఓ రమేష్, వెంకటాపురం మాజీ ఎంపిటిసి ఒగ్గ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు కలీల్, దశరథ్, బస్వరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘ కార్యాలయం లో రైతులకు సరైన సమయంలోయూరియా ను ఇవ్వడం లో విఫలం

**జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్**

**వాంకిడి (తెలంగాణ పత్రిక):-** మండల కేంద్రములో వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై యూరియాను కృత్రిమంగా కొరత సృష్టించి, వ్యాపారులు ఫర్టిలైజర్స్ దుకాణాలలో రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నా మండలం లోని వ్యవసాయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు, సహకార సంఘం కార్యాలయల నుంచి రైతులకు సరైన సమయంలో యూరియా అందించడం లేదు, తద్వారా పంట సమయంలో రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి ఈ అంశం పై జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా పాలనాధికారి స్పందించి మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి సమగ్ర విచారణ చేపట్టి, సహకార సంఘం కార్యాలయం లో రైతులకు సరిపడ యూరియాను నిల్వ చేసి రైతులందరికీ యూరియాను పంపిణీ చేయాలి అని దుర్గం దినకర్, భారత ప్రజా యువజన సంఘం జిల్లా నాయకులు గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు ..

# గోదావరి వరద బాధితులకు, స్థలం లేని ఆదివాసీ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి!

**తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నంచంద్**

**ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత**

**పినపాక,, జూన్ 24(తెలంగాణ పత్రిక)** గోదావరి వరద ముంపు బాధితులకు స్థలం లేని ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ రైతుకూరి సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత డిమాండ్ చేశారు. గోదారి వరద బాధితులకు, ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బూర్గం పహాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రగశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్ శిరీష గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన తహసిల్దార్ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు పున్నంచంద్, మమత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గోదావరి వరద ముప్పు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టం బూర్గంపాడు మండలంలో అధికంగా ఉంటుందని తెలిపారు. 2002 నుండి




గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 500 రోజులు నిరసన కొనసాగించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద ముంపు ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్యాకేజీ, మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు సేకరించి డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని అన్నారు. ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేశారని, వాటిని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయగా బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఈ మూడు సంవత్సరాలుగా అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూసిన ముంపు బాధితులకు, ఇంటి స్థలాలు లేని ఆదివాసీ పేదలకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం గోదావరి వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా తక్షణమే ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వే నెంబరు రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, జిల్లా నాయకులు సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, బి వెంకటనరసమ్మ, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**



**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను ఏ ఐ టి యు సి అమలు చేయించాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు బెల్లంపల్లి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏ ఐ టి యు సి ఇచ్చిన హామీలను 18 నెలలు గడిచినా అమలు చేయించలేదు అన్నారు. సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం ఇప్పిస్తామని 30 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాన్ని ఇప్పిస్తామని ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు . . సింగరేణిలో ఎన్నికలు జరిగి 18 నెలలు గడిచినప్పటికీ కేవలం ఒక్కసారి మాత్రమే సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం సమావేశం జరిగింది అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం హయాంలో కేసీఆర్ గారి నాయకత్వంలో ఎనలేని హక్కులు సాధించిన ఘనత టీబిజీకేఎస్ ది అని అన్నారు టీబీజీకేఎస్ కార్మికుల పక్షాన నిలబడుతుందని ఈ మధ్యకాలంలో వైద్య సౌకర్యాల మెరుగుదలకు, మందులు తగినన్ని అందజేయాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా , నిరసన కార్యక్రమం చేశామని అన్నారు .ఈ సమావేశంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మల్ రాజ్ శ్రీనివాసరావు ఏరియా వర్క్ షాపు ఫిట్ కార్యదర్శి గాజవేని శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధరావత్ మంగీలాల్ సెంట్రల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ పానగంటి సత్తయ్య ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి సురేష్ సెంట్రల్ కమిటీ నాయకులు ఓరం కిరణ్, సీనియర్ నాయకులు ములకల చంద్రయ్య కైరిగూడ ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్ స్టోర్ పిట్ కార్యదర్శి గణపతి కమిటీ సభ్యులు వైకుంఠం హరి సింగ్ వెంకటస్వామి రమేష్ కనకయ్య చంద్రయ్య సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో రైతు భరోసా సంబరాలు...

**రైతన్న ను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం...**

**కాంగ్రెస్ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసిన మండల రైతన్నలు**

**మంగపేట,జూన్,24 (తెలంగాణ పత్రిక)** రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా పథకం నుండి ఖరీఫ్ సాగు కు పెట్టుబడి సాయం క్రింద నేరుగా రైతుల అకౌంట్ కు డబ్బులు జమ అయినా సందర్భంగా నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ముఖ్య



మంత్రి సీఎం రేవంతన్నకి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ ధనసరి అనసూయ సీతక్క కి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ రెవిన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పఠలకు పాలాభిషేకం చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంట కు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మండల కేంద్రం లో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాతలకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వనికి కృతజ్ఞతలు అని రైతన్నలు తెలియజేశారుబ ఈ కార్యక్రమంలో.మంగపేట మండలం లోని రాష్ట్ర జిల్లా నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ కమిటీ అధ్యక్షుల తో పాటుగా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూల్స్ పైచర్యలు తీసుకోవాలి.

**కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు**

**అంకం భూమయ్య**



**గొల్లపల్లి జూన్ 24 తెలంగాణ పత్రిక** గొల్లపల్లి మండలం లోని ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు అంకం భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ స్కూల్స్ లో విద్య హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూ పేద విద్యార్థులకు 25% ఉచిత సీట్లు కేటాయించేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ,స్కూల్ యూనిఫామ్, షూస్, టై, ఐడి కార్డు పేరుతో పేద ప్రజల నుండి భారీగా డబ్బులు దండుకుంటున్నారని అన్నారు.ప్రైవేట్ స్కూల్లో పాఠ్యపుస్తకాల అమ్మకుండా, అర్హత కలిగిన టీచర్స్ నియమించుకొని, స్కూల్ ఫీజుల వివరాలు తెలిపేలా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి ,ఫిట్నెస్ కలిగిన బస్సులలో విద్యార్థులను తరలించడానికి వినియోగించేలా చూడాలని, అలాగే అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ, ల్యాబ్స్, లైబ్రరీ, గ్రౌండ్, సరైన టాయిలెట్ వంటి మౌలిక వసతులు స్కూళ్లలో ఏర్పాటు చేయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అర్హత లేని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు అంకం భూమయ్య డిమాండ్ చేశారు

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ గా సత్యనారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూన్ 24 ( తెలంగాణ పత్రిక):-**
ఇబ్రహీంపట్నం మున్సీపల్ నూతన కమిషనర్ గా సత్యనారాయణ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# గంజాయి వాడొద్దు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 24)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పలు గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ఈరోజు కొదురుపాక నర్సింగాపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల నందు డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులచే డ్రగ్స్ నిర్మూలన కై వారితో డ్రగ్స్, గంజా యి,మద్యం, మత్తుపదార్థాలు వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు క్లాసులు తీసుకోవడం వారితో చెప్పించడం జరిగినది అలా గే విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది అదేవిధంగా బోయినిపల్లి మండలంలోని ప్రధాన కూడళ్ళు వద్ద డ్రగ్స్ నిర్మూలనకై పోస్టర్లు అంటించడం జరిగింది. యువత డ్రగ్సు బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో బోయినిపల్లి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు భారత్ విశ్వ గురువు

### మంద రాజేందర్



**వేములవాడ (తెలంగాణ పత్రిక, జూన్, 24)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో మై భారత్ అలాగే ఫ్రెండ్స్ యూత్ క్లబ్ లి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో యోగా దేను పురస్కరిం చుకొని విద్యా ర్థిని విద్యార్థులకు ఉప న్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యు వజన సంఘం నాయకులు మంద రా ంజేందర్ మాట్లా డుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, నేతృత్వంలో సెప్టెంబర్ 27, 2014న ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశంలో తన ప్రసంగంలో యోగా విశిష్టతను తెలియజేస్తూ ప్రపంచ దేశాలు అన్ని కూడా జూన్ 21న యోగ డే ను పాటించాలని ప్రతిపాదించారని ఈ ప్రతిపాదనను డిసెంబర్ 11, 2014న ఆమోదించారు. జూన్ 21ని అంత ర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారు, యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక ఆధ్యాత్మిక అభ్యాసం. 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది మరియు దీని అర్థం చేరడం లేదా ఏకం చేయడం, ఇది శరీరం అలాగే చైతన్యం యొక్క ఐక్యతను సూచిస్తుందని,యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యం అని తెలియజేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు వికాస్ గౌడ్, మై భారత్ మాజీ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, కళాశాల అధ్యాపకులు నరేష్, నజీర్,మనీష్,వినయ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్....పాడి కౌశిక్ రెడ్డి.!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం..!!**

**- రాష్ట్ర గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బిజెపి నాయకులు గుగులోతు తిరుపతి నాయక్**



**హుస్నాబాద్, జూన్ 24 (తెలంగాణ పత్రిక):**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోమని పాడి కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని రాష్ట్ర గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ హెచ్చరించారు . మంగళవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూన్నామని కుటుంబ సభ్యులను ప్రజల్లోకి,వ్యక్తిగత రాజకీయాల్లోకి తీసుకొచ్చి మర్యాదలను., మానవత్వాన్ని పక్కనపెట్టి కుటుంబంతో చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజలను బెదిరిస్తూ , బ్లాక్ మెయిల్ రాజకీయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరిస్తూ గూండా రాజకీయం చేస్తున్న నాయకుడిగా పేరు తెచ్చుకోని, ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయివుండి ఇష్టమైన రీతిలో చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని ఆయన అన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకొని మీడియా సాక్షిగా, ప్రజల సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తను గెలిచిన హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉండకుండా, ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలకు దూరంగా హైదరాబాదులో ఉంటూ తన స్వార్ధ రాజకీయాల కోస, తన కుటుంబ ప్రయోజనాల కోసం గులాం గిరి పనులు చేస్తూ, రాజకీయ ఎదుగుదల కోసం అర్థం లేని భజనలతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ ఒక మూరు?డిలా ప్రవర్తిస్తున్నాడని అన్నారు.అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ పథకాలకు నిధులను తీసుకొస్తూ ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా అందుబాటులో ఉంటూ ప్రజాసేవా చేస్తున్న.బండి సంజయ్ గురించి తప్పుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని., ఇది క్షమించరాని తప్పు అని గుర్తు చేయడం జరిగింది. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి మారుమూల గ్రామాల వరకు నీళ్ల కొరతను తీరుస్తూ అనేక బోర్లను మంజూరు చేయడం జరిగిందని. ప్రజా సంక్షేమానికి బాసటగా రోడ్లను అభివృద్ధిని చేయడం జరిగిందని. అదేవిధంగా గ్రామాలలో ఐమాక్స్ లైట్లు., సురక్షిత నీరు అందించేందుకు కృషి చేస్తున్న బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులుగుగులోతు లకపతి నాయక్, మూడావత్ సంతోష్ నాయక్, మూడవత్ జూమ్ లాల్ నాయక్, బానోత్ సుమన్ నాయక్.లునవత్ కిషన్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించాలి : సి.ఎస్ కే.రామ కృష్ణా





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 24 (తెలంగాణ పత్రిక)**
ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల,ఎరువుల లభ్యత,ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు,భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ...2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని,లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్,బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు.ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని,నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా,ఆర్ఓఆర్ సమస్యలు,పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.డెంగ్యూ,మల్లేరియా,చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.అటవీ,పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ,ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు. ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు.అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు,వన మహోత్సవం,సీజనల్ వ్యాధులు, ఆయిల్ ఫామ్ ఎరువులు,భూ భారతి వంటి అంశాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా ప్రోత్సహించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు.వన మహోత్సవం లో బాగంగా వాన కాలం మొదలైనందున మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు.మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాన్ని చూసి మొక్కల్ని నాటాలని అన్నారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతాంగాన్ని ప్రోత్సహించాలని ఆయిల్ ఫామ్ సాగు కొరకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.రైతులకు లాభ సాటి పంట ఆయిల్ ఫామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణ జరిగేలా చూడాలన్నారు.భూ భారతి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్దంగా వెళ్లాలన్నారు.ప్రతి దరఖాస్తు క్షుణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీ.బీ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్ ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలన్నారు.గ్రామాలలో ప్రతి ఫ్రై డే ను - డ్రై డే గా తూచా తప్పకుండా పాటించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ జడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, భువనగిరి,చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పంట పెట్టుబడి సాయంతో రైతన్న సంబరాలు

### ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 24**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గొరంటాల గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో రైతులకు పంట పెట్టుబడి అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షిరాభిశేఖం చేసి స్వీట్లు పంచుకుని రైతు విజయోత్సవ సంబరాలు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ దొమ్మాట నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం రైతు భరోసాగా ఈరోజు వరకు 15 ఎకరాలలోపు రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా కింద డబ్బులు జమ చేయడం జరిగిందనీ తెలిపారు పండించే ప్రతి పంట ఎకరాకు సంవత్సరానికి12000 వేల రూపాయల చొప్పున మొత్తంగా పంట పెట్టుబడి రైతు భరోసాగా డబ్బులు జమ చేస్తుందని తెలిపారు,కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతిగా మరోసారి నిరూపించిందని హర్షం వ్యక్తం చేశారు,రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మరోసారి రుజువైందనీ అన్నారు గత ప్రభుత్వ హాయంలో గుట్టలకు చెట్లకు వెంచర్లకు రోడ్లకు రైతు భరోసాగా కాకుండా కేవలం పంట పండించే ప్రతి గుంటకు రైతు భరోసా వర్తిస్తుందని పేర్కొన్నారు,రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా కేవలం తొమ్మిది రోజుల్లోనే 9 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి రాష్ట్ర రైతులకు పెద్ద ఊరట ను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వామేనని సంతోషాన్ని వ్యక్తపరిచారు,రైతుల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు,గత ప్రభుత్వం లో కేసీఆర్ ఏపీకి వెళ్లి చేపల పులుసు తిని తెలంగాణకు రావలసిన నీటి వాటాను ఏపీకి తాకట్టు పెట్టారన్నారు,అలాంటి వారు గతాన్ని మరిచి ఈరోజు గోదావరి కృష్ణా జలాల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు,ఇసుక మాఫియాను అడ్డుకున్న యువతను చితకబాది అనేక రకాల పోలీస్ కేసులు పెట్టి చిత్రహింసలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు,ఖమ్మంలో మద్దతు ధర పండించిన పంటకు రైతులు అడిగినందుకు రైతులపై విచక్షణ రహితంగా దాడులు చేసి బేడీలు వేసిన దుర్మార్గపు చరిత్ర కెసిఆర్ దొరపాలనదేనని గుర్తు చేశారు, తెలంగాణ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రభుత్వ భూములను అందిన కాడికి దోచుకుని డబ్బే ప్రధానంగా గత తొమ్మిదిన్నర సంవత్సరాలు పరిపాలన చేసిన చరిత్ర కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని ఎద్దేవ చేశారు,మల్లీ గులాబి పార్టీ నాయకుల మాయ మాటలు విని ప్రజలు మోసపొవద్దని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటారని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు యువ నాయకులు బీసీ, ఎస్సీ, మైనార్టీల అధ్యక్షులు పార్టీ ఉన్నత అధికారులు పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ పెద్దలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, రైతులు మహిళలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

### ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు







**హుస్నాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక)**
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ మారుమూల ప్రాంతం అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంలో ఎంతో కృషిచేసి ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభించడానికి అనుమతులు ఇవ్వడానికి ఎంతో సహకారం అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నమని వారు అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం నుండి విద్యార్థులు చదువుకోవడానికి ఎటు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసించడానికి వెళ్లవలసిన అవసరం ఉండేదని సామాన్య ప్రజల బిడ్డలు చదువుకోడానికి నానా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని దాని నుండి విముక్తి కలిగించడం కోసమే రాష్ట్ర మంత్రి ప్రత్యేక చొరవ చూపి హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలందరూ తరపున విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారని. ఈ ఇంజనీరింగ్ కాలేజీలో నాలుగు కోర్సులకు కేబినెట్ ఆమోదించడం సంతోష దయకమని అన్నారు. ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

## ప్రవేట్ స్కూల్ పై చర్యలు ఏవి ?



**- తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్**

శంషాబాద్ ప్రతినిధి, జూన్ 24,తెలంగాణ పత్రిక..శంషాబాద్ మండల కేంద్రంలో ఉన్న 50 ప్రైవేటు స్కూళ్లు చట్టవిరుద్ధంగా స్కూల్లో ముందర ఇష్టం వచ్చినట్లు టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్, డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తూ ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే దిక్కారంతో ఉన్నటువంటి ప్రవేటు స్కూల్ ల పైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్నటువంటి స్కూల్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓ కి టి ఎస్ ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ వినతి పత్రం అందజేశారు.. లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకి వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్ . పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి సేవలు



మల్లాపూర్ జూన్ 24 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో మల్లాపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవివర్మ క్యాషియర్ సురేష్ ఆధ్వర్యంలో 20 మంది రైతులకు ఫ్రీ పాసుబుక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో , పోతు శేఖర్, నానం రాజారెడ్డి, కనుక లక్ష్మణ్, ఆర్కల గంగారెడ్డి, భూపెల్లి గంగరాజు, తదితర రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యను వాణిద్యం చేస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



బోథ్, జూన్ 24,తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వాణిజ్యమయం చేయడాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తీవ్రంగా ఖండిస్తోందని బోథ్ మండల అధ్యక్షుడు ముస్సిఫ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు నోటుబుక్స్, ఇతర స్టేషనరీ వస్తువులు విక్రయిస్తున్నాయి అనే సమాచారం మా దృష్టికి వచ్చిందని అన్నారు. అలాగే కొన్ని బుక్ స్టాల్లో ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే మాట్లాడుకొని తమ విద్యార్థులను అదే బుక్ స్టాల్ కి పంపించి అక్కడే కొనాలని విద్యార్థులచే బలవంతం చేసి అధిక ధరకు పుస్తకాలు అమ్ముతున్నారని అన్నారు. ఇది ప్రభుత్వ విద్యాశాఖ జారీ చేసిన నిబంధనలకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, పిల్లల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెడుతోంది. విద్యను లాభ ఆధారంగా మార్చే ఈ ప్రవర్తనను ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో, బోథ్ మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) తక్షణమే సంబంధిత ప్రైవేట్ పాఠశాలలపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోందని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కులను కాపాడటంలో ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం...







**- సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ.**
**- సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలి.**
**- పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలి..**

హుజురాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి ఇన్స్పెక్టర్ నిరంజన్ పూల మొక్కను అందించి కమీషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్‌జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన మరియు రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ–సమన్ల జారీ, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్–సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలో రేవంత్ రెడ్డి ఎస్సీ కులాలకు ఇచ్చిన హామీ కచ్చితంగా అమలు చేయాలి

**- ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల జెడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం అన్యాయం అవమానం**
**- నియోజకవర్గాల పునర్విభజన చేపడితే జిల్లాకు రెండు ఎస్సీ అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి**
**- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థకు అధ్యక్షులు బొమ్మరి శ్రీనివాస్ మాదిగ.**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోల్పోయిన స్థానిక ఎస్సీ రిజర్వేషన్ జెడ్పిటిసి, ఎంపీటీసీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల హామీలో టీపీసీసీ అధ్యక్షుని హోదాలో ఎనుముల రేవంత్ రెడ్డి ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల జెడ్పిటిసి,ఎంపీటీసీ స్థానిక రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినారు.ఎన్నికల హామీలను అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి 2025 స్థానిక ఎన్నికల్లో 2014 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఆధారంగా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో పునర్విభజన చేపడితే ప్రతి ఏజెన్సీ జిల్లాకు రెండు ఎస్సీ అసెంబ్లీ స్థానాలుకేటాయించాలని కోరారు.వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలను గిరిజనులతో సమానంగా అభివృద్ధి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో లక్షలాదిమంది ఎస్సీ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా జనరల్ లో కలపడం అన్యాయం అవమానమని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకురాజ్యాంగపరమైన హక్కులకు దూరం చేసి అనాథలుగా చేయొద్దని ఆవేదన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేయాలని తెలియజేశారు.షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, రాష్ట్ర నాయకులు గోదా రమేష్, జిల్లా నాయకులు కర్లపూడి సుందర్ పాల్,దూడపాక శివప్రసాద్,ఉండేటి దేవరాజ్, బల్లెం ప్రకాశం,ఎనగంటి శ్రీనివాస్, శేఖర్,నాగరత్నం,తదితరులు పాల్గొన్నారు.

# రైతు కళ్ళల్లో ఆనందం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**- ఇల్లందకుంట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్**





హుజురాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం ఇల్లందకుంట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నాయకుల చిత్ర పటానికి పాలాభిషేకం బాణాసంచా కాల్చి స్వీటు పంపిణీ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతు భరోసా పథకంతో రైతులకి నేరుగా వారి అకౌంట్లో 12 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ పథకం 16వ తేదీన నిధుల విడుదల ప్రారంభించాం.. ఈరోజుకి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది ఇల్లంతకుంట మండలానికి సంబంధించిమా 10670 మంది రైతులకు గాను 11 కోట్ల 42 లక్షల 17 వేల 328 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది మాప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు గారడి ప్రభుత్వం కాదు పేద ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో మాత్రమే సాధ్యం అయింది అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ఎక్కేటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత మోదీ

**- బిజెపి జిల్లా అధ్యక్షులు.బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి : శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చిన నేత నరేంద్ర మోదీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ లోని మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం తుదిదాకా పోరాడిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా కోసం పరితపించిన నాయకుడన్నారు. శ్యాంకర ముఖర్జీ బలి దివాస్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసిన నాయకులను అభినందించారు అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆయన కోరారు కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. స్టేట్ కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్. పార్లమెంట్ కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్ రావు. రెడ్డెం నవీన్. కవిత. పారిపత్తి వెంకన్న. ధనలక్ష్మి. అరుణ. కళావతి. శ్రీలత పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ ను పరామర్శించిన.

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన,కొత్తగూడెం నూతన కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్,ను,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పరామర్శించారు మంగళవారం పాల్వంచ పట్టణ పరిధి జన్కో కాలనీలోని,శ్రీకాంత్, నివాసానికి వెళ్లిన,కొత్వాల, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల నుండి త్వరగా కోలుకోవాలని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కందుకూరి రాము,



పులి సత్యనారాయణ, ఉండేటి శాంతి వర్ధన్,బొందిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం,టిపిసీసీ ని కలిసిన నిజామాబాదు జిల్లా నాయకులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 24:ఈ రోజు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు. విస్తృత స్థాయి సమావేశంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చించారు.



# యువ జర్నలిస్టు దత్తురెడ్డి హఠాన్మరణం బాధాకరం - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 24) ఈనాడు వరంగల్ రిపోర్టర్ జీడిపల్లి దత్తురెడ్డి హఠాన్మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే తనదైన శైలిలో పత్రికా రంగంలో గుర్తింపు పొందిన దత్తురెడ్డి గుండెపోటుతో మరణించటం బాధాకరమన్నారు. పత్రికా రంగం బాధ్యతతో పనిచేసిన దత్తురెడ్డి లాంటి యువ పాత్రికేయుడిని కోల్పోయిందని, ఆయన చేసిన సేవలు మరవలేనివని నామ తెలిపారు. దత్తురెడ్డి మృతిపై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





# సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు

**- ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని- అలుగునూరి ఈదయ్య**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 24:ప్రస్తుత వానాకాల సీజన్‌లో ఆయకట్టుకు సాగునీటి విడుదలపై రైతాంగం గంపెడు ఆశలు పెట్టుకుంది. గత సంవత్సరం లాగే ఈ ఏడాది సైతం వానాకాలం పంట సాగుకు నీటి ని విడుదల చేస్తారనే భావనతో మూసి ప్రాజెక్ట్ పరిధిలోని పలువురు రైతులు ఇప్పటికే వరి నార్ల పెంపకం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయకట్టు భూముల్లో వ్యవసాయ బావులు, బోర్ల నీటి వసతి ఉన్న రైతులు వరి నాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు.నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 45 ఫీట్లు కాగా ఇప్పటికే 42 ఫీట్ల నీరు నిల్వ ఉన్నది, ఆయకట్టు ఆధారిత రైతులందరూ సాగు నీటి విడుదలకై ఎదురుచూస్తున్నారు , గ్రామాలలో జూలై మొదటి వారంలో లేదా రెండో వారంలో నీటి విడుదల చేస్తారని పలు ప్రచారాలు జరుగుతున్నాయి కానీ అధికారుల నుండి నేటి వరకు అధికారిక ప్రకటన, నీటి విడుదల తేదీలు రైతులకు



తెలియపరచలేదు ,ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మూసి నీటి విడుదలపై అధికారిక ప్రకటన చేయగలరని, అలాగే మూసి కాలువలపై అక్రమంగా వేసిన మోటార్లను, తొలగించి ఆయకట్టు పరిధిలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, ఆయకట్టు రైతు అలుగునూరి ఈదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళకే పెద్దపీట... - మహిళలను కోటీశ్వర్లు గా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 24: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి మహిళా కోటీశ్వరులుగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని అన్నారు. 70 లక్షల మంది డ్రాక్వా గ్రూపులలో ఉన్నారని , వారికి రుణాలు ఇచ్చి, సోలార్ వంటి ప్లాంట్లను వ్యాపారం చేయడానికి ప్రోత్సహిస్తున్నమని అన్నారు. మహిళ లు బస్సులు కొనుక్కొని ఆర్టీసీలో అద్దెకు ఇవ్వాలని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. మొత్తం 281 చెక్కులు మండల వారీగా సిరికొండ మండలం 44 చెక్కులు,ధర్పల్లి మండలం 73 చెక్కులు, డిచ్పల్లి మండలం 31 చెక్కులు,మోపాల మండలం 40 చెక్కులు,నిజామాబాద్ రూరల్ మండలం 49 చెక్కులు 2 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణి చేశారు.



ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, యువజన నాయకులు ఉమ్మాజీ నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ,సాయి రెడ్డి, అమృతపూర్ గంగాధర్,నవీన్ గౌడ్,పి ఎ సి ఎస్ చైర్మన్లు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుబాబు, శాంసన్, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం, సంక్షేమం కోసం కృషి చేస్తాం

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.**

హుజురాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి నియామాకపు ఉత్తర్వులు అందజేశారు.జమ్మికుంట మండల ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రాచారి ను, ప్రధాన కార్యదర్శిగా పాకాల మల్లారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయత్వంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతమవుతుందని చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ



బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దీనికోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టఫ్ ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, టఫ్ రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, టౌన్ అధ్యక్షులు మారపల్లి అంజన్న, బొమ్మకంటి రవీంద్రాచారి, పాకాల మల్లారెడ్డి,మొగిలి, మల్లయ్య, పవన్, జావేద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం





రాయికల్ జూన్ 24(తెలంగాణ ప్రతిక): మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాలలో భాగంగా,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాద్యతగా మెలగాలని ఈ సందర్భంగా రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు. అనంతరం ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ విద్యార్థులకు మొక్కల విలువను వివరించారు."ఇవే మన భవిష్యత్తుకు ఆధారస్తంభాలు. ప్రతి విద్యార్థి తాను నాటి మొక్కను సంరక్షించాలని ప్రతిజ్ఞ తీసుకోవాలి," అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు,విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రిన్సిపాల్ బాలె శేఖర్, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మనోజ్, ప్రగతి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్సవాలు





**- విద్యార్థుల చే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం,వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య.**

వేములవాడ రూరల్, జూన్,24, తెలంగాణ పత్రిక.మాదక ద్రవ్యాలా దుర్వినియోగంఅక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని చెక్కపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే డ్రగ్స్ కి సంబందించిన స్లోగన్స్ (నినాదాలు ) వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది అలాగే వారికిచే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం చేయించటం జరిగింది ఈ సందర్బంగా ఎస్ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థు లకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లేట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం...

**- హెచ్ఎం గుడిపాటి కోటయ్య**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 24:మిర్యాలగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో ప్లేటు, వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, పాఠశాలకు జాతీయ నాయకుల చిత్రపటాలను బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ఎం గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల బాగు కోసం కస్తూరి ఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా కృషి చేస్తుంది అని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల అవసరాలను దృష్టి యందుంచుకొని వారికి సహకరించడం అభినందనీయమని దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని, విద్యార్థులు దాతల సహకారంతో బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి మీరు చదివిన పాఠశాలకు ఎంతో




కొంత సహకారం అందించాలని, అప్పుడే దాతల సేవలకు ప్రతిఫలం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు ఖాతాలో జమ

**- రైతు భరోసా సంబరాలకు బయలుదేరిన నల్గొండ జిల్లా రైతులు**

**- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ - ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 24:రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో" పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరి వెళుతున్న రైతుల వాహనాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.సుమారు 200 మంది రైతులు జిల్లా నుండి హైదరాబాదులో నిర్వహిస్తున్న "రైతు భరోసా" రైతు సదస్సుకు హాజరయ్యేందుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి అనంతరెడ్డి ,వ్యవసాయ తదితరులు, హాజరయ్యారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 24(తెలంగాణ పత్రిక)ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెద్ద వరమని రాష్ట్ర పారిశ్రామికఖివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పేర్కొన్నారుమంగళవారం నాడు జహీరాబాద్ పట్టణం లోని అయన స్వగృహం లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యం పాలైన సందర్భాల్లో ముఖ్య మంత్రి సహాయ నిధి ఆదుకుంటోందని అన్నారు

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



హుస్నాబాద్, జూన్ 24 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ పట్టణం లో పున్న ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని హుస్నాబాద్ బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ లోని జూనియర్ కాలేజీలో గత 30 సంవత్సరాలుగా చాలీ చాలని జీతంతో దినసరి కూలీ అటెండర్ గా పనిచేస్తూ విద్యార్థులకు, కాలేజీ యజమాన్యానికి సేవ చేసిన పున్న ఎల్లయ్య ఇటీవల మరణించడం చాలా బాధాకరం అని. ఆయనకు భార్య ముగ్గురు కూతుళ్లు ఉన్నారని. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఎల్లయ్య సుదీర్ఘకాలంగా పర్మినెంట్ ఉద్యోగిగా ప్రభుత్వం గుర్తిస్తుందనే ఆశతో చాలా రోజులు పని చేశాడని,గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఆయన భార్య పిల్లలకు న్యాయం జరగలేకపోయిందని అన్నారు. ఈవిషయంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి కుటుంబానికి 10 లక్షల రూపాయల సహాయం, భాదిత కుటుంబంలో అర్హులైన వారికి అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు ఎలుగందుల శంకర్, లు బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**- జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 24యువతతో పాటు ప్రజలుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ అన్నారు.ఈనెల 20 నుండి 26 వరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఓల్డ్ హైస్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సిఐ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి, సిగరెట్లు,ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని సూచించారు.గంజాయి నిలువలను గుర్తించినచో 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండని తెలిపారు.మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే వారిని విద్యార్థులు మాన్పించాలని, మత్తు పదార్థాల ద్వారా మెదడు, నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దానిద్వారా మన ఆరోగ్యం పాడవుతుందన్నారు.విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి సందర్భాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని కరుణాకర్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలున్నాయని తెలియదు.ఈ సందర్భంగా సీఐ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం

**- ఆగస్టు 15 నాటికి "భూ భారతి" దరఖాస్తుల పరిష్కారంలి-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు**

**- ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహెూత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి**


**- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు?**

**-పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి**

**- రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల పంపిణీకి పకడ్బందీ చర్యలు**

**- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు**

**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 24 వచ్చే ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ ద్వారా అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ భాగస్వాములయ్యారు వన మహెూత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని సీ.ఎస్ అన్నారు. భారీ వర్షాలు కురియక ముందే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ, సీనరేజీ ఛార్జీలను కూడా ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.కాగా, పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద రాష్ట్రానికి లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహెూత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి జిల్లా పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహెూత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహెూత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహెూత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాకు 19,490 ఇండ్లు కేటాయించగా, 15,834 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ ప్రొసీడింగ్స్ అందించామని, 7181 ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ జరిగిందని, ప్రస్తుతం వివిధ దశలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అలాగే, జిల్లాలో 7075 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని సీఎస్ దృష్టికి తెచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేశాల మధ్య చిచ్చుపెడుతున్న అమెరికా యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతి నెలకొల్పాలి

**- వామపక్షాల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన**




భద్రాద్రి కొత్తగూడెం క్రైం24జూన్ ( తెలంగాణ పత్రిక) పశ్చిమాసియాపై సామ్రాజ్యవాద ఆధిపత్యం చెలాయించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నాడని వామపక్ష పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. అఖిలభారత వామపక్ష పార్టీల దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి సిపిఎం కార్యాలయం మీదుగా బస్టాండు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడికి అమెరికా ప్రోత్సహించడమే కాకుండా ఆ దేశంపై స్వయంగా బాంబుదాడులకు పూనుకుందని ఇది అంతర్జాతీయ చట్టాలను భేఖాతరు చేస్తూ ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేవిధంగా అమెరికా పోకడలు ఉన్నాయన్నారు. తక్షణమే యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని, ప్రపంచదేశాలపై అమెరికా కర్రపెత్తనాన్ని కండించాలని నాయకులు పిలుపునిచ్చారు. అమెరికా తీరుపై ప్రధాని మోడీ నోరుమెదపకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని, అమెరికాతో చేయికలిపి యుద్ధాలను మోడీ ప్రోత్సహిస్తున్నాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్, బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, మూడ్ గణేష్, షాహీన్, షమీమ్, శాంతి, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, లక్ష్మి, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ జాటోతు కృష్ణ, ఉమర్, గౌని నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను అలవాటు చేసుకో వద్దు... జీవితాలను పాడు చేసుకో వద్దు

**- రాజగోపాలపేట ఎస్సై ఎండి. ఆసీఫ్**






నంగునూరు, జూన్ 24 (తెలంగాణ పత్రిక):యువకులు తమ ఆనందం కోసం మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ఎస్సై ఎండీ ఆసిఫ్ సూచించారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని పేర్కొన్నారు. దీన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో ధూమ పానం, మద్యం సేవించడం, హెరాయిన్, గంజాయి, గుట్కా, వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని చెప్పారు. ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలు చేసే పనులను గమనిస్తూ ఉండాలని తెలిపారు. ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులు అవుతున్నారని చెప్పారు. మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు మానసిక స్థితిని కోల్పోయి నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని చెప్పారు. నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో మాదక ద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని, డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, నగేశ్, రాజిరెడ్డి, రాజు రాంగోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పెంటయ్య, పోలీస్ సిబ్బంది యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొనగంటి రాజుకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ లో గోల్డ్ మెడల్



హుజురాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి రాజు ఐస్లాండ్ వారు నిర్వహించిన యువర్ ఫోటో వరల్డ్ లో తన ప్రతిభను కల్పించగా గోల్డ్ మెడల్ సాధించారు. ఈ యొక్క కాంపిటీషన్ లో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాల నుండి 550 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా తనకు గోల్డ్ మెడల్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రాజు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తనదైన శైలిలో ఫోటోషూట్స్ చేసి రకాల ఫోటోలను తన కెమెరాలో బంధించి వివిధ దేశాల నుండి ప్రశంస పత్రాలు గోల్డ్ మెడల్ సాధించి జమ్మికుంట పట్టణాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన రాజుకు పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందనలు తెలిపారు.

# లోకేశ్వరంలో 'రైతు భరోసా' సంబరాలు...



**- రైతు భరోసా నిధుల విడుదలతో రైతాంగంలో ఆనందం**
**- ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 24 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత పది ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలోనే రైతులు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సదుద్దేశంతో సకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలితభోజన్న,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహ్మద్ షఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అర్శ ప్రసాద్,నాయకులు నాగేష్ గౌడ్,జిలకర ప్రసాద్, సంటెన్న ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి



ఎల్లారెడ్డి, జూన్24(తెలంగాణ పత్రిక) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండా,యాచారం,సజ్జానాయక్ తండా,లక్ష్మీనాయక్ తండా,రాంసింగ్ నాయక్ తండాలోని పాఠశాలను మండల విద్యాధికారి యోసేఫ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్క పాటశాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు పేద కుటుంబాల నుండి చదువుకోవడానికి వస్తారని ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక నిఘా పెట్టి చదువులో రాణించే విదంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాల జాతరకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత..










**- శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష**
**- శ్రీ ఉజ్జయిని మహాకాళి జాతర ఏర్పాట్లు ఘనంగా ఉండాలి**
**- బోనాల జాతర ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి**
**- భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలి**
**- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్24 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడం బోనాలు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ పొన్నం ప్రభాకర్ జిల్లాఅధికారుల ను ఆదేశించారు. ముందుగా మంత్రి తో పాటు దేవాదాయ కమిషనర్,జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన,మహాకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మంగళవారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు ఆషాడ జాతర బోనాలు ఉత్సవాలు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అధ్యక్షతన చేపట్టాగా స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత,స్థానిక రాం గోపాల్ పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్,మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి,సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట నీలిమ,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు,ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.కామేశ్వర్,టెంపుల్ ఈఓ మనోహర్ రెడ్డి,ఆదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు,ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమాళ్,ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే,మహంకాళి ఏసిపి సుబ్బయ్య,సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్,ఎస్.ఈ విద్యుత్ శాఖ చక్రపాణి,ఆర్అండ్ బి ఈఈ మనోహర్, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి,జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ,వాటర్ వర్క్స్,మెడికల్, మహంకాళి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పరుశురాం,అలాగే ఆలయ కమిటీ సభ్యులు తో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్ర కలిగిన శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడ జాతర బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగానిర్వహించాలని దానికి తగ్గట్టుగా అన్నిశాఖల అధికారులు సమ న్వయంతో కలిసి పని చేస్తూ బోనాల జాతరను విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం సికింద్రాబాద్ నందు జూలై 13న అమ్మవారికి బోనాలు సమర్పణ, 14 న రంగం ( భవిష్యవాణి) అమ్మవారిని అంబారిపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, రెండు రోజులలో భక్తులు,ప్రజలు లక్షల్లో తరలి వస్తారని ఆ దిశగా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా 13 వ తేదీన దేవాలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలని దేవాలయ,పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారు లందరూ సేవా భావం అలాగే బాధ్యతా యుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. అదేవిధంగా రెవిన్యూ దేవాదాయ, పోలీస్ శాఖ,జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం తోకలిసి పని చేయాలని ముఖ్యంగా 14 వ తేదీన అంబారీ ఊరేగింపులోభక్తులు,ప్రజలకు తొక్కిసలాటలు కాకుండా పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బోనాల ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని,3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారుల తో జరిగింది. అలాగే గోల్కొండ బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ బోనాలు,శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాలు,లాల్ దర్వాజా బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం పేర్కొన్నారు. బోనాలు నిర్వహించే దేవాలయాల్లోఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను,ఆలయఈవో నీ కోరుతున్న ఆలయంలోపల కేబుల్ వైర్ లు కొత్తవి వేసి ఇబ్బందులు,ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి అన్ని మంత్రి సూచించారు. రాష్ట్రం తో పాటు దేశం నలుమూలల నుండి తెలంగాణ బోనాల ఉత్సవాలకు భక్తులు తరలి వస్తారని నిరంతర విద్యుత్,త్రాగునీరు, వాహనాల పార్కింగ్, వాహనాల మళ్లింపు, ట్రాఫిక్ నియంత్రణ, భారీ కేటింగ్ ఏర్పాట్లు, నిరంతరం నీటి నిల్వలు పరిశీలన,పారిశుధ్ధ్య పనులు అలాగే మొబైల్ టాయిలెట్స్, సిసి కెమెరాల నిర్వహణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులు మంత్రి ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి బోనాలు అంటేనే తెలంగాణకు ఒక ప్రత్యేకమని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టితో ఏసి పనిచేయాలని, వివిధ శాఖల అధికారులు పోలీసు అధికారుల సర్వీసును ఈ జాతరలో ఉపయోగించు కోవాలని అన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పణ,ఊరేగింపులో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని పేర్కొన్నారు.

**- జోగిని వాళ్ళకి ప్రత్యేక ఏర్పాట్లు..**

మాకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవు,ఉజ్జయిని మహాకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలి డెక్కన్ మానవ సేవ సమితి,ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయి. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి.. అన్ని పొన్నం ప్రభాకర్ అన్నారు..

# ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**



హుజురాబాద్ జూన్ 24 (తెలంగాణ పత్రిక)స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జమ్మికుంట మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ,పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యాచరణతో ఆందోళన,పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు నిరంతర పోరాటాలు చేయాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించాలన్నారునిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు లేని యువతకు నిరుద్యోగ భృతి కేటాయించాలని డిమాండ్ చేశారుయాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేస్తున్నారు కాబట్టి రేషన్ కార్డు లేనటువంటి అర్హులకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా అనుకూల నిర్ణయాలను స్వాగతిస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న రెండవ దఫా దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కూల్ గా చేసిందని, కార్మికుల శ్రమను పెట్టుబడుదారులు దోచుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సామాజిక, ఆర్థిక భద్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తెస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేసిందన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించకుండా దళారుల దోపిడీకి ఊతమిస్తుందన్నారు. దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయి అన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారుఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.**
**- విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిఘా ఉంచాలి.**
**- వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి.**







వేములవాడ, జూన్,24, తెలంగాణ పత్రిక. డ్రగ్ అవేర్నెస్ వీక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచనలు. నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలురు), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలురు)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

## బోయినిపల్లి లో రైతు భరోసా సంబరాల



### - మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్ 24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మండల రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యంల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, స్వీట్లు పంచారు.9 రోజుల్లో 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎకరానికి 6000 చొప్పున తొమ్మిది రోజులలో 9000 కోట్లను రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బీ.సీ. సెల్ అధ్యక్షులు కూస రవీందర్,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లిసుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పులి లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు,మెరుపుల మహేష్, బాలగోని వెంకటేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎనుగుల కనకయ్య, జంగం అంజయ్య, కట్ట లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిట్టలరమేష్,నాగుల వంశీ మొండయ్య,రఫిక్, నజీర్, మమ్మద్, పెంతల మహేందర్, మండల కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి









నర్సాపూర్ ప్రతినిధి జూన్:24( తెలంగాణ దినపత్రిక )పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో గల హెలిప్యాడ్ వద్ద మంత్రిగారిని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగిందిమెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ను మర్యాద పూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డిని కలిసిన మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో జిల్లా గ్రంథాలయ అభివృద్ధి పనుల కోసం టాయిలెట్స్ కాంపౌండ్ వాల్ తదితర వాటికోసం మర్యాదపూర్వకంగా కలిసి నిధుల మంజూరు కోసం లెటర్ ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది.


## పాఠశాలల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నంగునూరు, జూన్ 24 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో గల ఖాళీ స్థానాలలో మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నర్మెటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ (అటెండర్), నైట్ వాచ్ ఉమెన్ పోస్టు లు ఒక్కొక్కటి ఖాళీ ఉన్నాయని తెలిపారు. అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో సహాయ వంటమనిషి పోస్టులు రెండు, వాచ్ ఉమెన్ పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆఫీసు సభార్డినేట్ (అటెండర్) పోస్టుకు పదవ తరగతి ఉత్తీర్ణులై, వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు అర్హులని చెప్పారు. నైట్ వాచ్ ఉమెన్ ఉద్యోగానికి పదవ తరగతి ఉత్తీర్ణులై, 25 నుంచి 55 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు. సహాయ వంట మనిషి ఉద్యోగానికి ఏడవ తరగతి ఉత్తీర్ణులై వంట చేయడంలో అనుభవం కలిగి, 25 నుండి 55 సంవత్సరాల వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అర్హతలు కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - వనమహోత్సవం పై విస్తృత ప్రచారం చేయాలి
### - అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ - సీఎం రేవంత్ రెడ్డి
### - క్షయ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 24:భూభారతి లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, టి బి ముక్త్ భారత్ కింద టిబి,(క్షయ)నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని చెప్పారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కార్యక్రమాలు పెంచాలన్నారు.ఎరువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని హౌసింగ్ పి డి ని ఆదేశించారు.వనమహోత్సవం కింద నాటే మొక్కలు,తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆన్ లైన్ ద్వారా హాజరైన రాష్ట్ర అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే వనమహోత్సవం పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, సమూహాలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఒక రోజు ఒక శాఖ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, వనమహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మంత్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, జిల్లాకు ఎవరైనా అతిధులు వచ్చినప్పుడు తప్పనిసరిగా మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలని, అన్ని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మొక్కలు అధికంగా నాటాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని,ప్రముఖులు మొక్కలు నాటే స్థలాన్ని ముందే గుర్తించాలని, రహదారికి ఇరువైపులా నాటే మొక్కలు,రహదారికి ఇరు వైపులా,అలాగే మీడియన్ లో పొడవైన మొక్కలు నాటాలని, అడవుల్లో జంతువులు, పక్షుల కి ఆహారంగా వచ్చే పండ్ల మొక్కలు నాటాలని, వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కలెక్టర్లది ముఖ్యపాత్ర అని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గృహ నిర్మాణ ,వ్యవసాయ ,రెవెన్యూ ,సీజనల్ వ్యాధులు, టి బి నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లా కలెక్టర్లు ఈ పథకం కింద పట్టణ స్థాయిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ను సమీక్షించాలని, అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు,ఇసుక ,బిల్లులు,పురోగతితదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సి ఎస్ ఆదేశించారు.వ్యవసాయం కింద రైతు భరోసా, ఎరువుల నిర్వహణను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎరువులు ఇతర జిల్లాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయించాలని ,ఆయిల్ పామ్ తోటల లక్ష్యాలను సాధించాలని చెప్పారు.వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని , లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు .సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు.అలాగే టి బి ముక్తి భారత్ కింద ప్రజలు టి బి వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు.రాష్ట్ర స్థాయి నుండి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాగా ,జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖర్, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హార్టికల్చర్ డి డి అనంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# సికింద్రాబాద్ రైల్వే సంచలన భవన్లో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి. సమావేశం

### - కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను విన్నవించిన రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి







కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం:-తిరుపతి, శిరిడికి ప్రత్యేక రైలు, కొత్తగూడెం రైల్వే స్టేషన్అభివృద్ధి తోపాటు రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు,సికింద్రాబాద్ రైల్వే సంచలనభవన్ లో.. ఈరోజు సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డి. ఆర్. యు. సి. సి .అధికారిక సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమావేశానికి హాజరైన సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంత రైల్వే ప్రజా సమస్యలను పరిష్కరించాలని కరోనాలో రద్దయిన రైళ్లను అన్నింటిని పునరుద్ధరణ చేయాలని, కాకతీయ రైలును మణుగూరు వరకు పొడిగించినడపాలని, బెల్గావి ఎక్స్ప్రెస్ ను తిరిగి పునరుద్ధరణ చేయాలని, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు జరుగుతున్న డబ్లింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి కారేపల్లిలో మరియు కొత్తగూడెంలో అదనంగా రైల్వే ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు,అదేవిధంగా మణుగూరు నుండి కొత్తగూడెం మీదుగా పుణ్యక్షేత్రాలైన తిరుపతికి షిరిడి కి ప్రత్యేక రైలు నడపాలని అట్లాగే సింగరేణి మరియు కాకతీయ రైళ్లను పాద పద్ధతిలో అదనంగా భోగీలు ఏర్పాటు చేసి స్లీపర్ కోచ్ తో పాటు ఏసీ బోగీలు కూడా ఏర్పాటు చేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు, కొత్తగూడెం నుండి కొవ్వూరు వరకు రైల్వే లైన్ ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేసి కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, అమృత భారత్ కింద నిర్మిస్తున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ తో పాటు ఖమ్మం మధిర రైల్వే స్టేషన్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు ప్రయాణికులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతూ.. సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ బర్తేష్ కుమార్ జైనీకి వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ త్వరలోనే మణుగూరు టు కొత్తగూడెం మీదుగా తిరుపతికి షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని, రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేపిస్తామని రైల్వే సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు, ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ ఏడిఆర్ఎం డాక్టర్ ఆర్. గోపాలకృష్ణ న్, సీనియర్ డిసిఎం శ్రీమతి సిపాలి కుమార్, సీనియర్ డివోఎం డాక్టర్ ఎ సురేష్ రెడ్డి, డీసీఎం బి. చరణ్ నాయక్ ,మరియు గూడ్స్ డీసీఎం విశాల్ అర్జున్, తదితర అధికారులతో పాటు డి ఆర్ యు సి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ఎన్నికలకు ముందు ప్రజలకు చెప్పిన హామీలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం...



### - రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కామారెడ్డి, జూన్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసీ నూతన బస్ స్టేషన్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు మంత్రి పొన్నం ప్రభాకర్,మదన్ మోహన్ ఎప్పుడు కలిసిన ఎల్లారెడ్డి కి బస్ డిపో అడుగుతుండే వారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి ఆయన శాసన సభ్యులు అయ్యారు.హైదరాబాద్ లో ఎప్పుడూ కలిసిన ఎల్లారెడ్డి బస్ డిపో అడుగుతారు.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రాకముందు ఆర్టీసీ మూతపడే పరిస్థితి ఉండేది.ఒక్క కొత్త బస్సు కొనలేదు.ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.ఇప్పటి వరకు 190 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.6300 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారు.తెలంగాణ ఉద్యమంలో నై చెలెగ బస్సు క పయ్య అని ఉద్యమాన్ని చేశారు.వారు సమ్మె చేసి మరణిస్తున్న పట్టించుకోలేదు.మా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారం చేస్తున్నాం.మేము రెండు కొత్త బస్సు డిపో లు పెద్దపల్లి జిల్లా కేంద్రం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం కు అందించాం.ఎల్లారెడ్డి బస్ డిపో పై ముఖ్యమంత్రి తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.చరిత్ర లో 9 రోజుల్లో 9 వేల కోట్ల పంట పెట్టుబడి సహాయం అందించాం.గతంలో పంట పెట్టుబడి సహాయం మూడు నెలల వరకు ఇచ్చేది.మేము 9 రోజుల్లో 9 వేల కోట్లు వేశాం.దేశంలో29 రాష్ట్రాలు ఉంటే సన్న బియ్యం పంపిణీ తెలంగాణ లో మాత్రమే ఇస్తున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.10 ఏళ్లలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం లు ఇచ్చారు.మేము ఒక సంవత్సరంలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది.10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా.ఇప్పుడు అప్లికేషన్ పెట్టుకోగానే మీ సేవలో ఆన్లైన్లో అప్లోడ్ కాగానే దేశం కోట అలాట్ అవుతుందని ఈ అవకాశాన్ని చేసుకోవాలని ఆయన సూచించారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## ఆర్టీసీ కార్పొరేషన్ ఎండి. వీసి, సజ్జనార్ కు వినతి పత్రం అందజేత




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ ఎండి. వీసీ, సజ్జనార్ ఐపీఎస్ ను కలిసి, వేలుబెల్లి కొత్తగూడ మండలాల, మహబూబాబాద్ జిల్లా, వేలుబెల్లి గ్రామ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామ పంచాయతీల, తండాల ప్రజలు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగించుకోవడంలేదని, నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వేలుబెల్లి గ్రామానికి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇదే డిపో మేనేజర్ కు గతంలో ఫోన్- ఇన్ ప్రోగ్రాంలోను, ఇతర ప్రజలు కూడా మాకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, నర్సంపేట డిపో మేనేజర్ కు పలుమార్లు వినతిపత్రం అందజేశామని, ఫోన్ - ఇన్ ప్రోగ్రాంలో డిపో మేనేజర్ కు స్వయంగా వేలుబెల్లి గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించామని, కానీ నర్సంపేట డిపో మేనేజర్ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తూనే ఉన్నారని, తన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఎండి. సజ్జనార్ కు ఈరోజు డాక్టర్ సిహెచ్ రాములు, బొజ్జ ప్రణయ్, భాస్కర్, అక్కెల్లి చందు, వారి మిత్ర బృందం అందరు కలిసి, బస్సు భవన్ హైదరాబాదు నందు కార్యాలయంలో వినతి పత్రమును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి. విసి, సజ్జనార్ తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే...



మల్యాల, జూన్ 24(తెలంగాణ పత్రిక) ప్రమాద బీమా చెక్ అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంమండల కేంద్రంలోని ఉషోదయ మండల సమైక్య వాయుపుత్ర గ్రామ సంఘం శివ సాయి ఎస్ హెచ్ జి మహిళ సంఘా సభ్యురాలు అగంతపు రాజకుమారి ఇటీవల రోడ్ ప్రమాదములో మరణించగా ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న ప్రమాద బీమా క్లెయిమ్స్ మంజూరు కాగా మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా రూ" 10 లక్షల చెక్ నామిని కి అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో స్వాతి ఏపీఎం రాజయ్య, డీపీఎం విజయభారతి, స్త్రీనిది ఆర్ఎం నారాయణ, ఎమ్మెస్ ప్రెసిడెంట్ అమని, కార్యదర్శి జ్యోతి, సీసీ లు, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, కట్కం వినయ్, నాగులపేట సంజీవ్, కొండపత్తిని అనిల్, నక్క అనిల్, కట్కూరి ప్రశాంత్, వెంకటేష్ బండి రవి, దూడం రామాంజనేయులు, ముదాం మల్లేశం, కిషన్ రెడ్డి, కట్కూరు సురేష్, నరసింహారెడ్డి, కంటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..



**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్..**

గొల్లపల్లి జూన్ 24తెలంగాణ పత్రిక గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఆరోగ్య ఉప కేంద్రాల పలు రికార్డులను పరిశీలించారు.. గ్రామాల్లో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించడంతోపాటు రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.. గ్రామంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు మందులు అందజేయాలని సూచించారు.. ఎన్ హెచ్ ఎండిపిఓ రవీందర్, వైద్యాధికారీ శ్రీకాంత్, సహాయ మలేరియా అధికారి అయిల సత్యనారాయణ, హెచ్ ఈశ్రీదర్,సూపర్వైజర్లు మురళీ, శ్యామ్ శ్రీనివాస్, నరేందర్. స్యనారాయణ వైద్యసిబంది ఎస్ టి ఎస్ శ్రీనివాస్ మన్మోహన్ స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ లత, సుమలత, రమేష్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీలకు చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి








**- ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే... ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశం నిర్వహించాలి.!**

**- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 24 (తెలంగాణ పత్రిక):గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన చట్టాలు, సంక్షేమ పథకాలు గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ ల్యాండ్ మరియు అట్రాసిటీస్ కేసులపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు, అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి, ఎస్టీ లకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డెను మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశివద్య, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు మరియు సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సీ, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి, గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ గారి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనె సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహాసీల్దార్, ఎస్ఐ లు మరియు సంబంధిత శాఖల అధికారులు తప్పక హజరుకావాలని, ఈ దిశగా అధికారులకు కలెక్టర్, సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు. ఎడాదికి సంబంధించిన సివిల్ రైట్ డే కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయడం ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లాలో బెస్ట్ అవలేబుల్ స్కూళ్లకు సంబంధించి నిధుల అమలులో జాప్యం లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బుక్స్ అందించడంలో ఆలస్యం కాకుండా మరియు పిల్లలకు ఎలాంటి బేషజాలు లేకుండా చూడడంతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి బెస్ట్ అవలేబ్ స్కూల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి తగు ఆదేశాలను జారీ చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 2 సెట్ల యూనిఫాంలను ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒకటి మాత్రమే ఇవ్వగ, త్వరలో రెండవ యూనిఫాంకూడా అందించేలా చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 91.92 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు డిఈఓను, టీచర్లను అభినందించారు. ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు గతంలోనే అధికారులకు తెలియజేయడం జరిగిందని, దానిపై అధికారులు విచారణ చేపట్టి సమగ్ర నివేదికను అందించాలని. ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని... సిద్దిపేటలో బంజారా భవన్ కొరకు నెలాఖరులోగా అనువైన స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వివరాలు కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లోనే ఉపయోగించాలని, కాంట్రాక్ట్ పనులలో ఎస్సీ ఎస్టీలకు వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు వారి రిజర్వేషన్ ప్రకారం వాటా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామన్నారు. హరిజన అనే పదాన్ని నిషేదించినందున హరిజనవాడ లకు బదులుగా దళితవాడలుగా మార్చేందుకు ప్రభుత్వం సృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి అనురాద ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, లీలాదేవి, జిల్లా శంకర్, రెణికుంట్ల ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అగ్రవాల్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, డీఎస్పీ లు, ఆయాశాఖల అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**- అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**- ప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి**

**- టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ( తెలంగాణ పత్రిక ) జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్పాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు



# తానంచర్ల ప్రైమరీ స్కూల్లో నోట్ బుక్స్ పంపిణీ

**- తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించాలి**

**- మరిపెడ ఎంఈఓ జి అనితాదేవి**

డోర్నకల్ జూన్ 24(తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, తానంచర్ల, గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్ ఆధ్వర్యంలో, తానంచర్ల గ్రామంలోని, మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న, విద్యార్థిని ,విద్యార్థులకు,మరిపెడ ఎంఈఓ జి. అనితా దేవి, ముఖ్యఅతిథిగా విచ్చేసి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మరిపెడ ఎంఈఓ జి. అనితాదేవి మాట్లాడుతూ,నోట్ బుక్స్ పంపిణీ అనేదివిద్యను ప్రోత్సహించడంఒక గొప్ప సేవా కార్యక్రమమని విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం ద్వారా వారి విద్యావసరాలను తీర్చడానికి సహాయపడుతుందని, వారికి ఆర్థిక భారాన్ని తగ్గించడం, విద్యార్థిని విద్యార్థులకు చదువును ప్రోత్సహించడం తద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచడం జరుగుతుందని ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనివ్వడం అవుతుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారు మరింత శ్రద్ధగా చదువుకోవడానికి, గొప్ప లక్ష్యాలను సాధించడానికి ప్రేరణనిస్తాయని అన్నారు. ఈ నోట్ బుక్స్ సద్వినియోగం చేసుకొని, విద్యార్థిని, విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్, అంబేద్కర్ పూలే మహాజన సంఘం, కమిటీ సభ్యులు చింత దిలీప్, వెంకన్న, తానంచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం,బి, నిర్మల, ఉపాధ్యాయులు, వి, మాలు,ఎం, వెంకట కోటి,ఎం, అరుణమ్మ,పీ, శ్రీదేవి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై... పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు పిర్యాదు చేసిన డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 24 (తెలంగాణ పత్రిక):ఎస్సీ ఎస్టీ అత్యాచారాల సంఘటనలపై గజ్వేల్ డివిజన్ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహస్తున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు దళిత బహుజన ఫ్రంట్ నాయకులు మంగళవారం పిర్యాదు చేశారు. జిల్లా పర్యటనలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, నేతలు దాసరి ఎగొండ స్వామి,పొతరాజు శంకర్, బ్యాగిరి బెజ్జంకి తిరుపతి లు బాధితులతో కలిసి విన్నవించారు. జిల్లాలోని కూకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన ఎలూరి రాజవ్వ,నర్సయ్య కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేసినప్పటికీ అట్టి కేసు విచారణలో అప్పటి ఎసిపి నిర్లక్ష్యం వహించి తప్పుడు కేసుగా సృష్టించి కేసు ను క్లోజ్ చెసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పిర్యాదు చేయగా చైర్మన్ స్పందించి తిరిగి విచారణ చేయాలని పోలీస్ కమిషనర్ ను,గజ్వేల్ ఎసిపి ని ఆదేశించారు. బాధితులకు నషపరిహారం చెల్లించాలని కొరారు. జిల్లాలో బెస్ట్ అవలెబుల్ పథకం కింద పెండింగ్ బకాయిలు చెల్లించకపొవడంతో ప్రవెట్ పాఠశాలల యాజమానులు విద్యార్థులను తీవ్ర ఇబ్బందుల పాలు చెస్తున్నారని వివరించారు. చిన్నకొడూర్ మండలం రామునిపట్ల, మేడిపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లకు నిధులు మంజూరు చెయించాలని డిబిఎఫ్ నాయకులు కోరారు. నంగనూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సమ్మ భూమిని సాదాబైనామతో భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చెయించిన వారి నిలదిస్తే కులం పేరుతో దూషించి అవమాన పర్చారని తెలిపారు. కొమురవెళ్ళి మండల పొసాన్ పల్లి దళితుడైన సతీష్ కిరాణ షాపును కూల్చివేసిన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



చిన్నకోడూర్ మండలం మేడిపల్లిలో అస్సైన్డ్ భూమిని కబ్జాచేసిన వారి నుండి స్వాధీనం చేసుకొని దళితులకు పంపిణీ చేయాలన్నారు. దుబ్బాక మండలం హబ్షిపూర్ కు చెందిన మూడెకారాల దళిత భూ హక్కు దారులకు విద్యుత్ కనెక్షన్ లు మంజూరు చేయాలని ఛైర్మన్ ను కోరారు.

## రైతు భరోసా నిధుల విడుదలతో రైతాంగంలో ఆనందం.



ఎలిగేడు, జూన్24, (తెలంగాణ పత్రిక) – తెలంగాణ ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంబరాలు అంబరం అంటేలా నిర్వహించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాట్లాడుతూ రైతులు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సదుద్దేశంతో సకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకుందని కొనియాడారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ గత పది ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యూత్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజు నరసయ్య, మాజీ సర్పంచ్ కొండ తిరుపతి, వెంకటేశ్వరరావు, స్పందన వేణి తిరుపతి, భూసారపు రాజయ్య, బూర్ల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రమాద భీమా ప్రొసిడింగ్ పత్రాలు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల జూన్ 24. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని మంగళవారం తెలిపారు.అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు అలాగే నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల కుటుంబాలకు రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం అయిదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు. అనంతరం ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లకు సంబందించిన 22,02,557/- విలువగల 22 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, లబ్ధిదారులు మహిళలు.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన మాజీ జెడ్పిటిసి సాయి పేట శ్రీనివాస్




మేడ్చల్ జూన్ 24 (తెలంగాణ పత్రిక):– గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బాసురేగడి గ్రామం లో సెయింట్ క్లారెట్ పేద విద్యార్థులకు మేడ్చల్ మండల మాజీ జడ్పిటిసి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు, మరియు గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ పాఠ్యా పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని వారు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఉపాధ్యక్షురాలు తాటికాయల శిల్పా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్రార్ ఖాన్, జీడి. విజయ్ కుమార్, టీ.కుమార్, జి.సుధాకర్, టీ.ప్రశాంత్, జీడి.శ్యామ్ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

**- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు.**

**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్ పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 24 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జితేష్ వి.పాటిల్,అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మరియు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలసి ఐ డి ఓ సి కార్యాలయం నుంచి పాల్గొన్నారువన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో–ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ 58345 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వకరించామని,దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి, దరఖాస్తులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వన మహోత్సవం లో భాగంగా 70 లక్షల మొక్కలను నాటేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వనమహోత్సవం లో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేలా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్,మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు జమ. ఎమ్మెల్యే కుంభం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 23 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో సాగులో ఉన్న ప్రతి గుంటకు రైతు భరోసా నిధులు 9 రోజుల్లోనే పూర్తిగా రైతుల ఖాతాల్లో జమయాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం స్థానిక రైతు వేదికలో టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసానిధుల జమ ప్రక్రియను పూర్తి చేయడం రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారి అని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోవు లేకున్నా కూడా రైతు సంక్షేమంలో ఎలాంటి రాజి పడకుండా వానాకాలం రైతు భరోసా పథకాన్ని పూర్తిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆనందంలో మునిగిపోయారని ఇంతకు ముందు రెండు నాలుగు నెలల సమయం పట్టిదని కానీ రేవంత్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేసిందని రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారన్నారు రైతు రుణమాఫీ కూడా చెప్పినట్టుగానే ఆగస్టు 15లోగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు దేశంలో ఈ రాష్ట్రం అమలు చేయనివిధంగా సన్నలకు మద్దతు ధరపై రూ 500 బోనస్ ప్రకటించామని ద్వారా అదనంగా రూ 2 వేల కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారన్నారు ఇది ఇందిరమ్మ రాజ్యం అని.. ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి ఆ ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందన్నారు రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని అందుకనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేమందరం కలిసి పని చేస్తున్నామన్నారు రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు తుమ్మల యుగేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య పబ్బు ఉపేందర్ బోస్ మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ గౌడ్ చెరుకు శివయ్య గౌడ్ బండారి నరసింహారెడ్డి మామిడి నరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు




# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు అన్నల ప్రభుత్వం

**- రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్నదయానంద్**





సత్తుపల్లి, జూన్ 24 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామ రైతు వేదిక లో మంగళవారం జరిగిన రైతు భరోసా సంబరాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. అనంతరం రైతు వేదిక వద్ద రైతు సోదరులకు మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు తెలంగాణ రైతన్న లకు ఇచ్చిన మాట ప్రకారం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 లక్షలు మంది తెలంగాణ రైతులకు దేశ చరిత్ర లో ఎన్నడూ లేని విదంగా 9 రోజుల్లో 9 వేల కోట్లు రూపాయలు పైగా రైతు ఖాతాల్లో జమజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చెయ్యటమే కాకుండా ఈరోజు హామీ ఇవ్వని హామీ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకు , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరులు తరుపున, సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు తరుపున ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షలు వరకు రుణమాఫీ చేసిన ఘనత, రైతు పంట కు బోనస్ అందించిన ఘనత ఈ దేశం లో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు అన్నల ప్రభుత్వం, మహిళల ప్రభుత్వం, విద్యార్థుల ప్రభుత్వం, యువత ప్రభుత్వం అని అన్నారు. కాకర్లపల్లి గ్రామం లో రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి గా, తుమ్మల, పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీఓ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డీఈ రాములు, అగ్రికల్చర్ ఎడి , ఏవో , ఏఈవో , ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, దొడ్డా శ్రీను, చల్లగుళ్ల కృష్ణయ్య, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## గృహము అధికారి కృష్ణ వంశీ ఆధ్వర్యంలో పెట్టలను పంపిణి చేయడం



తెలంగాణ పత్రిక జూన్ 24 రాయికోడ్ మండల కేంద్రంలో ఎస్సీ వసతిగృహము విద్యార్థులకు పెట్టెల పంపిణి :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రములో గల ఎస్సీ వసతి గృహము విద్యార్థులకు వసతి గృహము అధికారి కృష్ణ వంశీ ఆధ్వర్యంలో పెట్టలను పంపిణి చేయడం జరిగింది.అనంతరం సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని చెప్పడం జరిగింది.వసతి గృహములో ప్రభుత్వ సహాయంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో వాచ్మెన్ మొగులయ్య, వంట మనిషి నర్సమ్మ, పుష్పమ్మ పాల్గొన్నారు.

## బీసీ మహాసభకు మేడ్చల్ డిపో ఉద్యోగులు



మేడ్చల్ 24 (పీపుల్స్ డైరీ):- మేడ్చల్ డిపో నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగుతున్న బీసీ మహా సభకు భారీగా తారీలి వెళ్లిన మేడ్చల్ డిపో ఉద్యోగులు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 8వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయడానికి మేడ్చల్ డిపో నుండి 100 కు పైగా ఉద్యోగులు బయలుదేరారని ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయాలని కోరారు.

## కె జి బి వి లో మాదకద్రవ్యాల వినియోగం దుష్ఫలిపితాలపై అవగాహన కార్యక్రమం



ధర్మసాగర్ జూన్ 24 ( తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలోగల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపల్ మాధవి అధ్యక్షతన ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని విద్యార్థినిలకు కల్పించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ఫలితాలు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రభావం గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ విద్యార్థినిలకు మాదకద్రవ్యాల వినియోగం దుర్వ్యసనాలపై అవగాహన కల్పించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు వాటి వినియోగం దుష్ఫలితాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ పత్రిక రేగోడు24).. రేగోడు మండలంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగోడు గాంధీ చౌకు వద్ద టపాకాయలు కాలుస్తూ రైతు భరోసా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర రావు, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పటేల్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ సెట్, ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు చెదిరే కృష్ణ ,నాయకులు దేవేందర్ పటేల్, నాగప్ప గారి దశరథం, వెంకటపురం శంకరప్ప, లతీఫ్, ఇటిక్యాల మల్లేశంపటేల్, ప్యారారం సంగారెడ్డి , పట్లోళ్ల హరీష్ కుమార్, మంగలి రమేష్, గొల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చ



**- సీఎం రేవంత్ రెడ్డి**

**- 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం**

**- రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 24 ( తెలంగాణ పత్రిక ) గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్దంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి రాఘవ పూర్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుద్ద సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు,ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిసోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి



రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందనిప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని.మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని .గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్దతి కాదన్నారు.రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకోర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఆగస్టు 15 నాటికి భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కరించాలి

**- రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శి మీ రామకృష్ణారావు**

కామారెడ్డి ,జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ... 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో



నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి



వీసి లో పాల్గోన్న ...అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ... భూ భారతి సదస్సులలో 32592 అప్లికేషన్స్ వచ్చాయని అందులో 27223 ఆన్లైన్ అప్లోడ్ చేశామని, 7269 నోటీసులు జారిచేశామని పరిష్కారం సైతం వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల గూర్చి ముందస్తు అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో వనమహోత్సవం కార్యక్రమంను చేపడుతున్నామని తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, జిల్లా అదనపు కలెక్టర్ లు చందర్, విక్టర్, హౌసింగ్ పీడీ జ్యోతి, డిఎం%డ%హెచ్ఓ చంద్రశేఖర్, డిఆర్డిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల వెలుగు కోసం ప్రజల పోరాటం



కామారెడ్డి టౌన్ ,జూన్ 24,( తెలంగాణ పత్రిక) కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని కుమ్మరి గల్లీ నివాసితులు గత కొన్ని సంవత్సరాలుగా రాత్రి 6 సమయంలో సరైన విద్యుత్ స్తంభాలువీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటి కారణంగా స్థానికులు, మహిళలు పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో నిరాశకు గురయ్యారు.ఈ విషయంపై స్థానిక నాయకుడు గంగల రవీందర్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. కుమ్మరి గల్లీ వాసులతో కలిసి గంగల రవీందర్ కలిసి గ్రామ పంచాయితీ సెక్రటరీ గారిని కలిసి ఈ సమస్య తీవ్రతను వివరించారు. కాలనీ వాసులు తమ కష్టాలను వివరిస్తూ తక్షణమే విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ వినతిపత్రం స్వీకరించిన పంచాయితీ సెక్రటరీ కుమ్మరి గల్లీ ప్రజల సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంగల రవీందర్ చొరవ మరియు స్థానిక ప్రజల ఐక్యతతో ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని కుమ్మరి గల్లీ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట తమ కాలనీలో వెలుగులు నిండి భయం లేని వాతావరణం ఏర్పడాలని వారు కోరుకుంటున్నారు.

# డ్రగ్స్ ని నిర్మూలించడం లో విద్యార్థులు ముందుండాలి



వెల్గటూర్ జూన్ 24(తెలంగాణ పత్రిక) జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశలలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది,మరియు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటినారు. ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి, ట్రైని సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ పోలీస్ సిబ్బంది,మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్,మరియు ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ

జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు..జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని విమర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు జరిగినవని మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో అవకతకులు జరిగినట్లు మీరు చూపించడానికి సిద్ధంగా ఉంటే మండలంలోని ఏ గ్రామంలోనైనా చర్చకు మేము సిద్ధమే సమయం వేదిక మీరు ఎక్కడ కోరిన మేము అక్కడికి రావడానికి ఏ చర్చ కైనా దేనికైనా మా కాంగ్రెస్ పార్టీసిద్ధమే అని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బ్రాండెడ్ రైస్ పేరుతో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని అమ్ముతున్న ఘరానా మోసగాళ్లు అరెస్ట్...

**- జైశ్రీరామ్ మరియు ఇతర బ్రాండ్ల పేరు గల బ్యాగులలో పిడిఎస్ రైస్ నింపి, ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్న మోసగాళ్లు.**

**- ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 79 క్వింటార్ల 30 కిలోల రాయితీ బియ్యం స్వాధీనం.**

**- నూతన పద్ధతులతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు.**

**- ముగ్గురిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్.**

**- పిడిఎస్ రైస్ అమ్మే నేరస్తులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరిక.**

**- పిడిఎస్ రైస్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్.**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జూన్ 24:–ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని అందిస్తున్న సమయంలో అక్రమార్కులు తమదైన శైలిలో ప్రజలను మోసం చేస్తూ వివిధ అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు ఇరువురు వ్యాపారులు రాయితీ బియ్యాన్ని పలు బ్రాండెడ్ బియ్యం సంచులలో నింపి ప్రజలకు అధిక డబ్బుకు విక్రయిస్తూ మోసం చేస్తున్న సంఘటనలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి విశ్వసనీయ సమాచారం రాగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి తనిఖీ చేయగా శివాజీ చౌక్ నందు ఇద్దరి వ్యాపారుల దుకాణాలలో, దాదాపు 80 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని ప్రజలకు దుకాణాలలో అమ్ముతున్నటువంటి బియ్యాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రాయితీ బియ్యం దాదాపు 326 బ్యాగుల్లో 79.30 క్వింటల్లా బియ్యం ఉంది.

**నిందితుల వివరాలు ...**

1) గూగుల్వర్ రాజేశ్వర్ %ం/శీ% గణపతి, రజిత కిరాణా, శివాజీ చౌక్.

2) షేక్ అయూబ్ %ం/శీ% షేక్ ఖాసిం, ఆంధ్ర కిరాణా, శివాజీ చౌక్.

3) షేక్ అస్లాం(పరారీ) , చిలుకూరి లక్ష్మీ నగర్, అదిలాబాద్.

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రతి ఒకరిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాయితీ బియ్యాన్ని అక్రమార్కుల చేతుల్లోకి



వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రాయితీ బియ్యం మార్కెట్లో చలామణి లో ఉన్న మంచి బ్రాండ్లు జైశ్రీరామ్, గోల్డెన్ సైకిల్ బ్రాండ్, సూర్య తేజ, మధురం, దీపం, గీతాంజలి, వైట్ ప్లాటినం, శ్రీ దత్త అనే పేర్లతో బ్యాగులను సృష్టించి అందులో పిడిఎస్ రైసు నింపి, మిషన్ తో సీల్ వేసి, అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, ఎస్సై అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘాల బలోపేతంలో పతాధికారుల పాత్ర కీలకం

**- రాష్ట్ర సిఆర్పిలు కవిత ఎండి రషదా**

బోథ్, జూన్ 24,తెలంగాణ పత్రికగ్రామ సంఘాల బలోపేతం కావాలంటే గ్రామ సంఘంలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి పతాధికారుల పాత్ర చాలా కీలకమని రాష్ట్ర సిఆర్పిఎస్ ఓ కవిత ఎండి రషీదా అన్నారు. రెండు రోజుల గ్రామ సంఘాల పతాధికారుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని 19 గ్రామ సంఘాలలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులకు గ్రామ సంఘాల పతాధికారుల విధులు బాధ్యతలు గ్రామ సంఘాల పనితీరు లావాదేవీలు కమిటీలో ఏర్పాటు గ్రామ సంఘాల పర్యవేక్షణ సిబిఆర్ సమావేశాలు పంచ సూత్రాలు గ్రామ సంఘాల జరిగే లావాదేవీలు పుస్తక నిర్వహణ గ్రామ సంఘాలలో వినియోగించే పుస్తకాలు రకాలు గ్రామ సంఘాలు జరిగే లావా దేవిలు గ్రామ సంఘాలలో జరిగే లావాదేవీలలో జరిగే మంచి చెడుల పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఆర్పీలు కవిత ఎండి రషీత మాట్లాడుతూ. 2025 26 సంవత్సరానికి మండలంలోని గ్రామ సంఘాలకు నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పతాధికారులకు నూతన బైలా ప్రకారం వారు ఎన్నుకునే పద్ధతి వారి యొక్క పదవి కాలము బైలా పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ సంఘాల పతాధికారులు విద్యాపరంగా నైపుణ్యం పరంగా వాక్యాచతుర పరంగా ఏ గ్రామ సంఘాల పతాధికారులు బలంగా ఉంటారు ఆ గ్రామ సంఘాలు ఎప్పుడు బలంగా ఉంటాయని ఆ గ్రామ సంఘం పరిధిలో ఉన్న అన్ని సంఘాలకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన వ్యక్తిగత భీమా బ్యాంకు రుణాల వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ స్త్రీనిధి రుణాలు ఏ విధంగా పొందాలి తిరిగి ఏ విధంగా రుణాలు చెల్లించాలి తీసుకున్న అప్పులకు పుస్తక నిర్మాణ ఎలా చేసుకోవాలి వ్యక్తిగతంగా ప్రతి లావాదేవికి ప్రతి సభ్యురాలు వ్యక్తిగతంగా లావాదేవీలు నిర్వహించుకోవాలని పతాధికారులకు వివరించారు. గ్రామ సంఘాలలో జరిగే ప్రతి లావాదేవీలు గ్రామ సంఘం సమావేశంలో అందరి సమక్షంలో చర్చించాలని అన్ని అంశాలు పూర్తిగా సమావేశ పుస్తకాలలో వివరంగా రాసి అందరి సమక్షంలో ఆమోదం పొందాలని అప్పుడే లావాదేవీలు జరగాలని అన్నారు. ప్రతి విషయం పైన ఇతరులపై ఆధారపడి మోసపోవద్దని ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటే మీకు కూడా లావాదేవీల పైన అవగాహన వస్తుందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించినప్పుడే గ్రామ సంఘాలలో ఉన్న సంఘాలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. గ్రామ సంఘాల పరిధిలో ఉన్న అన్ని సంఘాల ను పరివేక్షించవలసిన బాధ్యత గ్రామ సంఘాల పతాధికారులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో సంఘాల పనితీరును బ్యాంకు రుణాలు స్త్రీనిధి రుణాలు సిఐఎఫ్ రుణాలు మొండి బకాయిలు నడవని సంఘాల పైన చర్చించాలని అన్నారు. గ్రామ సంఘం పరిధిలో ఉన్న ప్రతి సంఘాన్ని గాడిలో పెట్టవలసిన బాధ్యత గ్రామ సంఘాల ఓబీలపై ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే విషయాలపైన శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో ప్రతి మహిళలను



కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బట్టలు కుట్టే కార్యక్రమాన్ని పెట్రోల్ బంకులు మహిళా క్యాంటీన్లు పెట్రోల్ బంకులు బస్సులు రుణాల అందించి మహిళలకు యజమాలుగా కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని నైపుణ్యాన్ని ఉపయోగించి కోటేశ్వర్ కావాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు మండలంలోని 19 గ్రామ సంఘాల నుంచి 56 మంది గ్రామ పతాధికారులు ఏపీఎం మాధవ్ సీసీలు గంగాధర్ లచయ్య సంజీవ్ విజయలక్ష్మి షేక్ బాయి. సుభద్ర పోసమ్మ మౌనిక బిక్క గంగాధర్ కార్యాలయ అకౌంటెంట్ సర్వేశ్వర్ అశోక్ జ్యోతి వర్మ ఆఫీస్ బాయ్ పోశెట్టి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాల ను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి

భీమదేవరపల్లి మండలం ప్రతినిధి: జూన్24:(తెలంగాణ పత్రిక) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలితెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.వికారాబాద్ జిల్లా పట్టం పహాడ్ మరియు ఖమ్మం జిల్లా కనిగిరి సిరిపురంలో గుర్తుతెలియని దుండగులు విగ్రహాలను ధ్వంసం చేశారు వికారాబాద్ జిల్లా కులచెర్ల మండలం పుట్టపహాడ్ ఖమ్మం జిల్లా వైరా మండలంలో కనిగిరి గ్రామములో అర్ధరాత్రి దాటిన తర్వాత శనివారం రోజున గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు అంబేద్కర్ విగ్రహాలను తల భాగం చేతి భాగాలు దెబ్బతినగా ఒక చెయ్యి విరిగి కింద పడింది అంబేద్కర్ ముక్కుకు నల్ల రంగు పూయడం దుండగులు కళ్లద్దాలను ధ్వంసం చేశారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన కులవివక్ష ఇంకా కొనసాగుతూ రోజు రోజు పెరిగిపోవడం ఎస్సీ ఎస్టీ బీసీల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు భారతదేశ వ్యాప్తంగా జరగడం సిగ్గుచేటు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే మనదేశంలో అంబేద్కర్ ను అవమానపరచడం సిగ్గుచేటు మహనీయుల విగ్రహాల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పరుస్తూ మహనీయుల విగ్రహాలను కాపాడాలని డిమాండ్



చేస్తూ విగ్రహాలను ధ్వంసం చేసే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ ఇటువంటి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహనీయుని విగ్రహాలను రక్షించే విధంగా అగంతకులు ధ్వంసం చేస్తున్న వారిపైన కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం-రైతు సంక్షేమానికి పెద్ద పీట

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ లో కొత్వాల నాయకత్వం లో రైతు భరోసా సంబరాలు. తెలంగాణ రాష్ట్రంలోని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, అని, ప్రభుత్వం రైతు సంక్షేమానికే పెద్ద పీట వేసిందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.వానకాలం సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం రైతు,భరోసా పథకం,కింద సుమారు,9 వేల కోట్ల,రూపాయలు ప్రభుత్వం పంపిణీ చేసింది.ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ,రైతు భరోసా సంబరాలు, చేపట్టింది.అందులో భాగంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,కొత్వాల నాయకత్వంలో, మంగళవారం స్థానిక,అంబేద్కర్ సెంటర్, లో రైతు పండుగ సంబరాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలి ఇతర నాయకుల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు,బాణసంచా పేల్చారు,ప్రదర్శన నిర్వహించారు అభినందన నినాదాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ



మేరకు,9 రోజుల్లో 9000 కోట్లలి రూపాయలు,రైతు భరోసా, నిధులు విడుదల చేసిన ఘనత,కాంగ్రెస్ ప్రభుత్వానికే, దక్కుతున్నదన్నారు రైతులకు ఒకే దఫా,2 లక్షల రూపాయల, రుణమాఫీ వరి ధాన్యం సన్నాలకు క్వింటాకు,500 రూపాయల బోనస్లి రైతు భీమా వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని,కొత్వాల, అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ ఏ జలీల్, మహిపతి రామలింగం, బాలినేని నాగేశ్వరరావు, సాధం రామకృష్ణ రావు, బాదర్ల జోషి, ఎస్వీఆర్కే ఆచార్యులు, బద్ది



కిషోర్, కనగాల నారాయణ, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, బాలు నాయక్, జమ్ముల రాజశేఖర్, ఎస్ కే చాంద్ పాషా,పాబోలు నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, మాలోతు కోటి నాయక్, గిరి ప్రసాద్, ఆవుల మధు, ఎస్కే భాష, బాలాజీ నాయక్, బండి నాగరాజు, సందు ప్రభాకర్, వాసు మల్ల సుందర్రావు, పులి సత్యనారాయణ, పాకలపాటి రోశయ్య చౌదరి, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, నందిగామ జయరాజు, సామ జనార్దన్ రెడ్డి, రాములు నాయక్, శెట్టిపల్లి తిరుపతయ్య, గుగులోతు బాలు, అరుణ రెడ్డి, ఇజ్జ గాని రవి గౌడ్, రజిని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత



**- సామాజిక కార్యకర్త గుండె పంగు రమేష -**

కోదాడ : జూన్ 24 ( తెలంగాణ పత్రిక ప్రతినిది )బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ కి వినతి పత్రం సమర్పించిన సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ కోదాడలోని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కు సంబంధించిన పాఠశాలల నిర్వహకులు గత రెండు సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం పిల్లలకు రావాల్సినటువంటి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదని తద్వారా మేము మీ పిల్లలకు చదువు చెప్పలేమని, పుస్తకాన్ని ఇవ్వలేమని, యూనిఫామ్స్ ఇవ్వలేమని, హాస్టల్ కల్పించలేమని, చెప్పటంతో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. రేక్కాడితే డొక్కాడని నిరుపేద ఎస్సీ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కంటూ ఉన్నత స్థానంలో చూడాలని ఆశపడుతున్నటువంటి ఈతరణంలో పాఠశాలలో వారికి ఇవ్వాల్సినటువంటి మౌలిక వసతులను, సదుపాయాలు ఇవ్వలేమని చెప్పడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా కన్నీరు మున్నీరు అవుతున్నారని.గత నెల రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, వారికి రావలసిన పుస్తకాల గురించి హాస్టల్ వసతి, బస్ ట్రాన్స్పోర్ట్ విషయం గురించి మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం కలెక్టర్ స్పందించి దీనికి సంబంధించిన అధికారులతో స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి త్వరలోనే పేద పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు కుక్కల కృష్ణ, గంధం శ్రీను, కలకొండ సైదులు కుడుముల రాంబాబు, కందుకూరి. సురేష్, బ్రహ్మం,బాల సైదులు, కే. ఉపేందర్, ఎన్. శ్రీను, ఆర్. సైదులు, సుధీర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి విడుదల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు



**- ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని- అలుగునూరి ఈదయ్య**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 24:వానాకాల సీజన్లో ఆయకట్టుకు సాగునీటి విడుదలపై రైతాంగం గంపెడు ఆశలు పెట్టుకుంది. గత సంవత్సరం లాగే ఈ ఏడాది సైతం వానాకాలం పంట సాగుకు నీటి ని విడుదల చేస్తారనే భావనతో మూసి ప్రాజెక్ట్ పరిధిలోని పలువురు రైతులు ఇప్పటికే వరి నార్ల పెంపకం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయకట్టు భూముల్లో వ్యవసాయ బావులు, బోర్ల నీటి వసతి ఉన్న రైతులు వరి నాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు.నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 45 ఫీట్లు కాగా ఇప్పటికే 42 ఫీట్ల నీరు నిల్వ ఉన్నది,645 అడుగులకు గాను ప్రస్తుతం నీటిమట్టం మంగళవారం సాయంత్రం నాటికి 641.50 చేరింది.ఆయకట్టు ఆధారిత రైతులందరూ సాగు నీటి విడుదలకై ఎదురుచూస్తున్నారు , గ్రామాలలో జూలై మొదటి వారంలో లేదా రెండో వారంలో నీటి విడుదల చేస్తారని పలు ప్రచారాలు జరుగుతున్నాయి కానీ అధికారుల నుండి నేటి వరకు అధికారిక ప్రకటన, నీటి విడుదల తేదీలు రైతులకు తెలియపరచలేదు ,ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మూసి నీటి విడుదలపై అధికారిక ప్రకటన చేయగలరని, అలాగే మూసి కాలువలపై అక్రమంగా వేసిన మోటార్లను, తొలగించి ఆయకట్టు పరిధిలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని, ఆయకట్టు రైతు అలుగునూరి ఈదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చోరీ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

గంగాధర జూన్ 24 (తెలంగాణ పత్రిక): గంగాధర మండలములోని వెంకటయ్యపల్లి గ్రామంలో ఈ నెల 8 న జరిగిన దొంగతనం కేసులో పోలీసులు మరో కీలక పురోగతి సాధించారు. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోగాతాజాగా, మంగళవారం రోజున ఇదే కేసుకు సంబంధమున్న మరో ఇద్దరు నిందితులు ఏ-3 అమ్మిగల్ల ప్రశాంత్, ఏ-4 గా బోడ రాజశేఖర్, లను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకొని అనంతరం వీరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించామణి చొప్పదండి సీఐ ఏ. ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీ కృష్ణ, లు తెలిపారుఈ దర్యాప్తులో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిసి ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లెఫ్ట్ పార్టీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**- సీపీఎం, న్యూడెమోక్రసీ నేతలతో సమావేశం**
**- ఎమ్మెల్సీ కవిత ఉద్యమానికి మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు**
**- 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం ఒక్కసారి కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడలేదు**
**- కలెక్టరేట్లలో పెట్టేవి తెలంగాణ తల్లి విగ్రహాలు కాదు.. కాంగ్రెస్ తల్లి విగ్రహాలు**
**- ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రవాణాను స్తంభింపజేసేలా రైల్ రోకో**
**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 24:బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతునివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో ఎంబీ భవన్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అడిక్ మెట్ లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్ లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామన్నారు. తమతో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందన్నారు. ఈ బిల్లును కేంద్రానికి పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదన్నారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని.. ఈ ఆందోళనకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని అన్నారు. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదన్నారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోదముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీ భవన్ కు పంపిస్తాఅధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను గౌరవ మర్యాదలతో గాంధీ భవన్ కు పంపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం మార్చుతోన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజామోదం లేదన్నారు.బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి : జాన్ వెస్లీబీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి అన్నారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న ఉద్యమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైన డిమాండ్ అన్నారు. సామాజిక న్యాయం కోసం కవిత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రిజర్వేషన్లను పెంచి అసమానతలను తొలగించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. బీజేపీ ఎప్పటికీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగానే ఉంటుందన్నారు. మొన్నటి వరకు కులగణనను కూడా బీజేపీ వ్యతిరేకించిందని, ప్రజా ఉద్యమాలకు తలొగ్గి కులగణన చేయడానికి ముందుకొచ్చిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్రం నుంచి కేంద్రంలో ఉన్న ఇద్దరు మంత్రులు, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకులపై ఉందన్నారు. కేంద్రానికి వినతిపత్రాలు ఇవ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం కావొద్దని.. అన్నిపార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.ఆరోపణలు కాదు.. రిజర్వేషన్ల పెంపు బాధ్యత తీసుకోండి : బొల్ల శివశంకర్బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చిత్తశుద్ధితో ఉద్యమిస్తూన్న ఎమ్మెల్స కల్వకుంట్ల కవితపై ఆరోపణలు చేయడం కాదు .. పెంచిన రిజర్వేషన్లు అమలు చేయడానికి బాధ్యత తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ సూచించారు. రాజకీయ విమర్శలతో పబ్బం గడపాలనే ప్రయత్నాలతో బీసీలకు ఒరిగేదేమి లేదన్నారు. పదవి కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, సీపీఎం, న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి - సమాజాన్ని కాపాడండి

**- టూ టౌన్ సీఐ ప్రతాప్**
**- పాలిటెక్నిక్ కళాశాల లో టూ టౌన్ పోలీసుల అవగాహన కార్యక్రమం**






కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి మరియు బాధ్యతగా ఉండాలి" అని టూ టౌన్ సీఐ ప్రతాప్ అన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పీ అబ్దుల్ రహమాన్ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ ప్రతాప్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టూ టౌన్ సీఐ ప్రతాప్ మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే రోడ్డు ప్ర మాదాలు సంభవిస్తాయన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలుపాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది మరియు టూ టౌన్ పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి 2వ డ్యూటి మీట్ ముగింపు సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్





సంగారెడ్డి కాంసెప్సీ ) ( తెలంగాణ పత్రిక) 24 మంగళవారం రోజున 24.06.2025 నాడు సంగారెడ్డి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ గారు, జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే రోడ్డు మార్గాలను, మీటింగ్ ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని, ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి ఎ.ఆర్ డియస్పీ నరేందర్, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, డానియెల్, డాగ్ హ్యాండ్లర్స్ జగధీశ్వర్, మొగులయ్య, అంజయ్య, విశ్వనాత్, హనుమంతు, బాంబ్ డిస్పోజల్ టిమ్స్ ఉండి హరిసింగ్, జియా, ఇమ్రాన్, నారాయణ రావ్, షఫ్పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువులు, విత్తనాలు

**-కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డిలి**
**-ఎరువులు, విత్తన పంపిణీ కేంద్రం ఆకస్మిక తనిఖీ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 24: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రమైన గ్రోమోర్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ ధర, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎంత పరిమాణంలో ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి, ఎన్ని రోజులకు ఒకసారి స్టాక్ వస్తోంది అని కలెక్టర్ ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండకూడదని అన్నారు.కాగా, జిల్లాలో జూన్, జూలై నెలలకు సరిపడా ఎరువులు, విత్తనాల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కొరత నెలకొనకుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి సుధా మాధురి తదితరులు ఉన్నారు.

# చోరీ కేసులో మరో ఇద్దరు అరెస్ట్

గంగాధర జూన్ 24 (తెలంగాణ పత్రిక): గంగాధర మండలములోని వెంకటయ్యపల్లి గ్రామంలో ఈ నెల 8 న జరిగిన దొంగతనం కేసులో పోలీసులు మరో కీలక పురోగతి సాధించారు. ఈ కేసు దర్యాప్తులో ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోగాతాజాగా, మంగళవారం రోజున ఇదే కేసుకు సంబంధమున్న మరో ఇద్దరు నిందితులు ఏ–3 అమ్మిగల్ల ప్రశాంత్, ఏ–4 గా బోడ రాజశేఖర్, లను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకొని అనంతరం వీరిని అరెస్ట్ చేసి జైలుకు తరలించామణి చొప్పదండి సీఐ ఏ. ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్సై వంశీ కృష్ణ, లు తెలిపారు. ఈ దర్యాప్తులో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిసి ఎస్సై నాగరాజు, పోలీసు



సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దు

**- ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్**

కొండపాక, జూన్ 24,(తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది అర్హులను డబ్బులు అడుగుతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయని ఎవ్వరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కొండపాక మండల పరిధిలోని ఓ ప్రయివేట్ హోటల్ లో ఆయన మండల ముఖ్య నాయకులతో కల్సి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఎవ్వరు ప్రవర్తించిన, వారు ఏ పార్టీ బ్రోకర్లు అయిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు పార్టీలకతీతంగా నేరుగా పొందాలని ప్రజలకు సూచించారు. రైతు భరోసా కింద రైతులకు వానాకాలం పంట వేసుకోడానికి ఎకరాకు 6 వేల చొప్పున వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డి పల్లి మాజీ ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగ రావు,



గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లు ఆకారం సరోజ శ్రీనివాస్, శ్రవణ్, తిమ్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బ్రాహ్మం, జప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎన్ఎస్యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిషన్, మల్లయ్య, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోనాల మండల కేంద్రం లో రైతు భరోసా సంబురాలు

**- సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జూన్ 24 :–సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల కాతాల్లో రైతు భరోసా డబ్బులు వేసిన సందర్భంగా రైతు సంబరాల్లో భాగంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతంగానికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ మే ధ్యేయం గా పని చేస్తున్నారని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలు వారి అకౌంట్ లో డబ్బులు మంజురు చేసిన రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, సీతక్క కి , నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ ,



సీనియర్ నాయకులు ,గాజుల పోతన్న, ఆఎంసీ డైరెక్టర్, పాక్స్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అధ్యక్షులు భోజన్న, రామయ్ రాము, విజయ్ భాస్కర్ రెడ్డి ,గంగారెడ్డి, కసిరె పోతన్న, హరి సింగ్, తుల అజయ్, సీ. సుధీర్, ముండే శ్రీధర్, సుదర్శన్, రైతులు రామారెడ్డి , ఆశన్న , తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదల అందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి

**- ఎం సి పి ఐ యు డిమాండ్**

కామారెడ్డి, జూన్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో రామేశ్వరపల్లి గ్రామం డబుల్ బెడ్ రూమ్ వెనకాల గత 20 సంవత్సరాలుగా నిర్ణయించుకొని నివాసం ఉండినటువంటి పేద ప్రజలకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టించి పట్టాలు ఇవ్వాలని పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ అన్నారు ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యల పైన ఎమ్మార్వో సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న అని చెప్పి ఉన్నవాడికే దాన దత్తాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు ఇకనైనా నీరు పేదలు అర్హులైన పేదలకు ఇండ్లు ఇన్న స్థలాలు పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో జిల్లా



వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి ప్రసాద్ సునీత స్వరూప సప్న శోభ కొమరవ్వ తదితరులు పాల్గొన్నారు

# ముల్కనూర్ లో శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ ప్రారంభం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి:జూన్ 24, (తెలంగాణ పత్రిక) మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవంహన్మకొండ జిల్లా ముల్కనూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ నేడు (24–06–2025) ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, టెంకాయ సమర్పించి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభం కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య ఆహ్వానంపై జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రవీణ్ రెడ్డి "ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే అన్ని సౌకర్యాలతో కూడిన వైద్యం అందుకోవాలన్నదే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఆసుపత్రిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, అలాగే వేలేరు, భీమదేవరపల్లి మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు విడుదల చేసినందుకు రైతుల సంబరాలు

మామడ మండల్ రిపోర్టర్ జూన్ 24( తెలంగాణ పత్రిక) రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంతెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రైతుబంధు డబ్బులు విడుదల చేసి వ్యవసాయంపై రైతులపై తమకున్న ఉన్న మక్కువను చూపింది.... ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొనీ మామడ మండల కేంద్రంలో రైతులు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ... మామడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భుజంగు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వము కాదు చేతల ప్రభుత్వం అని , మరియు రానున్న రోజులలో గౌరవ నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ మరింత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఏనుగు లింగారెడ్డి మాజీ జెడ్పిటిసి సంతోష్ ,రఫీ నల్ల లింగారెడ్డి



కాలగిరి గంగారెడ్డి బాపయ్య,ఆత్మ డైరెక్టర్ రెడ్డి నర్సారెడ్డి మంగులింగన్న మనోహర్ రాజేందర్ వికాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కరుణాకర్ రెడ్డి వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు త మరియు నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి. నూతన కమిటీ ప్రాజెక్టు సెక్రెటరీ గా జెట్టి మోహన్





**- నియామక పత్రాన్ని అందజేసిన. ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 24 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం:–సింగరేణి కొత్తగూడెం వీకే ఓ సి. ప్రాజెక్టు ఓబీ,నూతన కమిటీ ఐ ఎన్ టి యు సి. సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ప్రకటించడం. జరిగింది.నూతన కమిటీ ప్రాజెక్ట్ సెక్రటరీగా జెట్టి మోహన్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ సెక్రటరీగా బూరుగు సతీష్, జోగు ప్రదీప్,జాయింట్ సెక్రెటరీ కసనబోయిన రామ్మూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా,ఎన్ని. కోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ మాకు ఈ, అవకాశం లభించడం చాలా అదృష్టంగా భావిస్తూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు మరియు,వారి హక్కుల పోరాటానికి ఐ ఎన్ టి సి రాష్ట్ర నాయకులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు,మా ఎన్నికలకు సహకరించినటువంటి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియ రాష్ట్ర నాయకులు తూంబూరుదయాకర్,,రెడ్డి,ఆళ్ల,మురళి, సహకారం మరియు కమిటీ ఏర్పాటుకు సహకరించిన, నాగేంద్ర త్రివేది,ఐ ఎన్ టి ఎస్ సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్,సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ్,ఆల్బర్ట్ నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా యూత్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# రైతాంగానికి అండగా నాడు వైఎస్... నేడు రేవంత్ రెడ్డి..



**- రైతు సంక్షేమంలో.. రాజీ లేదు...!**
**- 67.01 లక్షల రైతులకు రూ.8,284.66 కోట్లు జమ**
**.- రైతు భరోసా ఎకరా 10వేలు నుండి 12వేలు లను పెంపు**
**- సన్న సాగుకు 500 మద్దతు ధర**

రాయికల్ జూన్ 24( తెలంగాణ ప్రతిక):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంలో రాజీ లేకుండా రైతంగానికి అండగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద సకాలంలో రైతు భరోసా విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాల మధ్య కూడా రైతు సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గత ఏడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్లు నిధులు ఆయా రైతు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. సన్న వడ్లకు 500 బోనస్, రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,మార్క్ ఫెడ్ ద్వారా పంట సేకరణ వంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యాన్ని నిర్మిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన ప్రతిపక్షాలు దురుద్దేశంతో విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,తంగేళ్ల రమేష్,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,కోడిపెల్లి ఆంజనేయులు,సింగని రమేష్,రాము,పరాచ శంకర్,కడకుంట్ల నరేష్,మంద రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్,మురళి,భూమా గౌడ్, రాజారెడ్డి,కిరణ్, సాగర్,రాజేష్,సంతోష్,రాజేందర్,రవీందర్, రాజశేఖర్,నాగరాజు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించడం అందరి బాధ్యత

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి ,జూన్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మొక్కలు నాటి వాటిని సంరక్షించడం మన అందరిపై బాధ్యత ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు కామారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ ఆద్వారాయం లో నశా ముక్త్ భారత్ అభియాన్ వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మొక్కలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్ హాజరు అయి మొక్కలు నాటాడము జరిగినది మరియు అదనపు కలెక్టర్ వి.విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చంధర్ నాయక్ కూడా కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాటటం జరిగినది . అధె విధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కామరెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విధ్యార్థులకు వ్యాస రచన,మరియు ఉపాన్యాస పోటీలు నిర్వహించడం జరిగింధీ. ఈ కార్యకరమము లో భాగము గా జిల్లా సంక్షేమ ఆధికారి మాట్లాడుతూ విధ్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల వినియోగానికి



వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యం గా జిల్లా సంక్షేమ శాఖ పనిచేస్తుంది అన్నారు.తదంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగినధి. తరువాత కళాశాల విధ్యార్థిని విధ్యార్థులతో మొక్కలు నాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి ఏ ప్రమీల ,సూపరింటెండెంట్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి పాల్గొన్నారు.